

ఈ నిరీక్షణ ఇంకెన్నాళ్ళు?

సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com


బుధవారం 18 అక్టోబర్ 2023

పేజీలు 12




# పాలస్తీనా సంక్షోభం... పట్టు సాధించేదెవరు?

## Previous Paper : T.S Constables General English



జనరల్ సైన్స్



కానిస్టేబుల్ విజేతలు



జాగ్రఫీ

సూర్య



# APPSC, TSPSC GROUP-1, 2 DSC Exams

# ఈ నిరీక్షణ ఇంకెన్నాళ్లు...?

ఉభయ రాష్ట్రాల్లోని నిరుద్యోగులు ఇంతకు మునుపెన్నడూ ఎరుగని సంకట స్థితిలో ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో గత నాలుగున్నరేళ్ళనుండి ఒక్క డి.ఎస్.సి.గాని, గ్రూప్-2 గానీ రాకపోవడం శోచనీయం. అయితే, తెలంగాణాలో నోటిఫికేషన్‌లు వచ్చి పరీక్షలు జరగకపోవడం అత్యంత బాధాకరం. గ్రూప్-1, గ్రూప్-2, డి.ఎస్.సి., తదితర ఉద్యోగాలు నింపకపోవడం తెలంగాణా నిరుద్యోగులకి అత్యంత బాధను కలిగిస్తుంది. తీవ్రమయిన ఆలోచనలతో వారు ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. తెలంగాణాలో గత పదేళ్ళలో ఒక్క గ్రూప్-2 జరిగింది. అలానే గత ఐదేళ్ళలో ఒక్క డి.ఎస్.సి. కూడా జరుగలేదు. ఇదీకాక తెలంగాణాలో గత 10సంవత్సరాలలో ఒక్క గ్రూప్-1 కూడా జరగ లేదు. ముఖ్యంగా తెలంగాణా ఉద్యోగాల భర్తీకి పేపర్ లీకేజీలతో ప్రారంభమయిన పరీక్షల రద్దు మరియు వాయిదాల పరంపర, చివరకు ఎలక్షన్ కోడ్ అడ్డుపడే వరకు చేరింది. నగ్నసత్యం ఏంటంటే 2024లో తెలంగాణాలో ఏ ప్రభుత్వం ఏర్పడితే ఆప్రభుత్వం అప్పుడు బహుశా జనవరి 24లో ఉద్యోగాలు నింపాల్సిన పరిస్థితి ఏర్పడింది.


**ఆంధ్రప్రదేశ్ :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం నవ్యాంధ్ర ప్రదేశ్‌లో తొలి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసారు. ఆయన హయాంలో రెండు గ్రూపు-2లు, ఒక గ్రూప్-1, డి.ఎస్.సి., తదితర ఉద్యోగాలకి నోటిఫికేషన్లు వచ్చాయి. అవి సకాలంలోనే భర్తీ అయ్యాయి. ఒకపక్క బ్రహ్మాండమయిన రాజధాని అమరావతి నిర్మాణంలో నిమగ్నమై, మరోపక్క నిరుద్యోగులకు నాలుగు నోటిఫికేషన్‌లిస్తూ బాబుగారి పాలన సాగింది.

2019 ఎన్నికల్లో ప్రజలు వై.సి.పి. ప్రభుత్వాన్ని గెలిపించారు. వై.సి.పి. ప్రభుత్వం దాదాపుగా 90వేల వరకు సచివాలయాల ఉద్యోగాలు నింపడం జరిగింది. ఇదే హయాంలో అతి తక్కువ పోస్టులతో రెండు గ్రూప్-1లు పూర్తి చేయడం జరిగింది. ఇక తాజాగా గ్రూపు-2, గ్రూప్-1ల సిలబస్‌లు, పరీక్ష స్కీంలు మార్చాలన్న ప్రక్రియ మొదలెట్టడం, ఆ ప్రక్రియ ఇంకా నత్తనడక సాగుతుండడం వల్ల, సాగతీత ధోరణి వల్ల ఆంధ్రాలో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఇంతకు మించి గత నాలుగున్నరేళ్ళ నుండి లక్షలాదిగా పోటీపడే ఆంధ్రా సివిల్స్‌గా పిలవబడే డి.ఎస్సీ జాబులను నింపకపోవడం వల్ల, టీచర్ ట్రెయినింగ్‌లు, బి.ఇడి.,లు, భాషాపండితుల కోర్సులు శిక్షణ తీసుకొన్నవారు ఉద్యోగ ప్రకటనల కొరకు ఎదురుచూడడం ఆంధ్రాలో నిత్యకృత్యమయింది.

ఎస్సై ఉద్యోగాల పరీక్ష మాత్రం ఇటీవల (అక్టోబరు 14,15)ఆగమేఘాల మీద జరిపించేశారు. దేహదారుఢ్య పరీక్షల తరువాత కనీసంలో కనీసం 45 రోజులు కూడా మెయిన్స్‌కి ఇవ్వకుండా పరీక్షలు జరిపించేయడం కూడా సర్వత్రా విమర్శలకు గురయింది. సాధారణంగా ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలకు శారీరకంగా, మానసికంగా ప్రిపేరవ్వాల్సి ఉంటుంది. శారీరకంగా ఈవెంట్‌లో పాసయితేనే వారిలో మెయిన్స్ ప్రిపరేషన్ బలంగా చేయవచ్చు అన్న ఫీలింగ్ ఉంటుంది. కానీ ఈవెంట్స్‌కి మెయిన్స్‌కి మధ్య పట్టుమని 15 రోజులు సమయం కూడా ఇవ్వలేదు. నిజానికి సెప్టెంబరు నెల చివర వరకు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోని గ్రౌండ్‌లలో ఈవెంట్‌లు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఏం చేద్దాం, కేవలం పదిహేను రోజుల తేడాతో మెయిన్స్ పరీక్షలు పెట్టేశారు.

**గ్రూప్-1, గ్రూప్-2, డి.ఎస్.సి.... ఉభయ తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రాధాన్యత కలిగి, నిరుద్యోగులు జీవన్మరణ సమస్యగా భావించి ప్రిపేరయ్యే ఉద్యోగాలు. దురదృష్టవశాత్తు ఉభయ రాష్ట్రాల్లోని నిరుద్యోగులు ఇంతకు మునుపెన్నడూ ఎరుగని సంకట స్థితిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నరేళ్ళనుండి ఒక్క డి.ఎస్.సి.గాని, గ్రూప్-2 గానీ రాకపోవడం శోచనీయం. మరోవైపు తెలంగాణాలో నోటిఫికేషన్‌లు వచ్చి పరీక్షలు జరగకపోవడం అత్యంత బాధాకరం. ఏపీలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం, తెలంగాణాలో పరీక్షల నిర్వహణ కోసం నిరుద్యోగులు నిరీక్షిస్తున్నారు. ఈ నిరీక్షణ ఇంకెన్నాళ్లని ఆవేదన చెందుతున్నారు.**



అధికారులు, పాలనా పెద్దలు ఏమి ఆలోచిస్తారో మరి వారే చెప్పాలి.

**ఏ.పి. గ్రూప్-2 , డి.ఎస్సీ :**

ఈ రెండు నోటిఫికేషన్‌ల కొరకు నిరుద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే ప్రస్తుత పాలిత ప్రభుత్వం జాబ్ కాలెండరును ప్రతి జనవరికి ప్రకటిస్తానని పేర్కొన్నది. కానీ తొలి జాబ్ కాలెండర్‌లో మొత్తం కలిపి (గ్రూప్-1,గ్రూప్-2)150 ఉద్యోగాలు కూడా లేవు. నిరుద్యోగులు నివ్వెరపోయారు. ఇక అప్పటినుండి నేటివరకు (ఈ ఆర్టికల్‌ని రాసేవరకు) మొత్తం గ్రూప్-2 ఉద్యోగాలు 508 అని ప్రకటన వచ్చింది. కానీ నోటిఫికేషన్ మాత్రం నత్తనడక నడుస్తున్నది.

ఇక డిఎస్సీ విషయానికొస్తే ఇటీవలే మంత్రివర్యులు త్వరలో టెట్ నిర్వహిస్తామని, అనంతరం డిఎస్సీ నిర్వహిస్తామని అందుకు తాము కట్టుబడి ఉన్నామని పత్రికాముఖంగా ప్రకటించారు. కానీ ఎన్నికలు ఇంచుమించుగా ఐదు నెలల లోపే ఉన్నాయి. ఎన్నికలు ఇంకా 50 రోజులున్నాయనంగా ఎన్నికల కోడ్ వచ్చేస్తుంది. మరి ఇంక ఎప్పుడు టెట్ పెడతారు? ఆనక డిఎస్సీ ఎప్పుడు నిర్వహిస్తారు? ఉద్యోగాలెప్పుడు ఇస్తారు?

ఏదన్నా పనిచేసుకొని బతుకుదామన్నా పరిశ్రమలు లేవు. పక్కరాష్ట్రాలకి వలస వెళ్ళాల్సిన పరిస్థితి. కానీ స్థానిక యువతను ఉపయోగించుకుంటే, స్థానిక వనరులు వాడుకుంటే అభివృద్ధి చెందేది స్వరాష్ట్రమే కదా!? పాలకులు ఆలోచిస్తే బాగుంటుంది.

**తెలంగాణా నినాదం :**

నిజానికి తెలంగాణా ఏర్పాటు నినాదాలలో నియామకాలు ఒకటి. ఇందుకొరకు వందలాది నిరుద్యోగులు ఆత్మత్యాగం చేసారు. రాష్ట్రం వస్తే ఉద్యోగం వస్తుంది, జీవితం స్థిరపడతది అన్న బలమయిన ఆలోచన తెలంగాణాని తెచ్చిపెట్టింది. రాష్ట్రసాధన 2014ల జరగ్గానే 2016లో ఒక గ్రూప్-2 జరిగింది. అనంతరం ముఖ్యంగా పంచాయితీ సెక్రటరీల నియామకం జరిగింది. కానీ గ్రూప్-1, గ్రూప్-2ల నియామకాలు జరగలే. డి.ఎస్సీ., గ్రూప్-1, గ్రూప్-2ల నియామకాలు తప్ప వేరే నియామకాలెన్ని జరిగినా యువతకు పెద్దగా ప్రయోజనం ఉండదు. కానీ నియామకాలు జరగవలసినవి గ్రూప్-1 , గ్రూప్-2 డి.ఎస్సీ ఉద్యోగాలు. కానీ ఈ లోపల ఎన్నికల కోడ్ వచ్చేసింది. ఫలితంగా రాతపరీక్షల తేదీలు మరింత ఆలస్యం అయినాయి. తెలంగాణాలో ఎన్నికల కోలాహలం షురూ అయింది. కానీ నిరుద్యోగులు పాపం చూస్తూ నిలబడి ఉండవలసిన పరిస్థితి.

**టెన్షన్‌లు తీసుకోవద్దు :**

హైదరాబాదు అశోక్‌నగర్‌లో ఇటీవల ఓ నిరుద్యోగి ఆత్మహత్య ఉదంతాన్ని మనం విన్నాం, చూసినాం. ఇది మంచి పద్ధతి కాదు. ఉద్యోగ సాధన జీవితంలో ఒక భాగమే తప్ప ఇంకా మిగిలిన జీవితం చాలా చాలానే ఉంది. అది విలువయినది. చూడండి! మనం మన లోపం లేకుండా, శక్తి వంచన లేకుండా ప్రిపేరవుతాం. మన చేతిలో లేని అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వానికి మనం ఎలా బాధ్యులం? జర చెప్పండి? ఆ సంఘటనలకి మనం బాధ్యులుగా మారి చనిపోవాల్నా? చెప్పండి. జీవితంలో ఏదో ఒకటి చేసుకొని బత్కలేమా? ప్రభుత్వాలు అలా ఉన్నవి. ఏం చేద్దాం? వాని పాలనలో నిరుద్యోగులకి ప్రథమ ప్రాధాన్యం ఇస్తే ఎంత బావుంటుంది? వాళ్ళు ఇవ్వరు. రాష్ట్ర సాధన కొరకు నిరుద్యోగులు కావాలే. వారి పోరాటాలే కావాలె. కానీ రాష్ట్ర సాధన తరువాత నూతన రాష్ట్ర నిర్మాణంలో యువశక్తిని నిర్వీర్యం చేయడం చూస్తే బాధేస్తుంది.

ఆంధ్రాలో అయితే సచివాలయాల్లో ఉద్యోగాలు నింపారు. పాలనను ప్రజల సమీపంలోనికి తీసుకొని వెళ్ళారు. మంచిదే. కానీ ఇంకా లక్షలాది నిరుద్యోగులున్నారు. వారికీ న్యాయం చేయాలి. పరిశ్రమలు తేవాలి. జాబ్ డ్రైవ్‌లు నిర్వహించాలి. డిగ్రీ కళాశాలల్లో కూడా జాబ్ డ్రైవ్‌లు నిర్వహి స్తున్నారు, మంచిదే. కానీ ఆ డ్రైవ్‌లో పాల్గొన్న కంపెనీలు సెలక్టయిన స్టూడెంట్‌లకు పట్టుమని పదిహేను వేలు కూడా జీతాలు ఇవ్వని పరిస్థితి.

సంక్షేమ పథకాలు మంచిదే. అవి ఆర్థిక సంక్షోభాన్ని కలిగించే విధంగా ఉండకూడదు కదా! యువతకు ఉద్యోగాలివ్వడం కూడా సంక్షేమమే కదా! ఒక్క నిరుద్యోగికి జాబ్ రావటం వల్ల అతని తరు పున ఆరుగురికి స్థిరత్వం లభిస్తుంది. తల్లి, తండ్రి, తాను పెండ్లి చేసుకునే జీవిత భాగస్వామి, తన అన్నా, చెల్లెలు, తమ్ముడు ఇలా.... వారందరికీ ఎంతో కొంత ఆర్థిక ఉపశమనం కలుగుతుంది. ఫలితంగా వచ్చే జీతాల వల్ల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. లోనుపెట్టి ఒక బైకు, ఒక ఇల్లు కొనుక్కుంటారు. నెలనెలా జీతం వల్ల కష్టించి పనిచేస్తారు. జీతంలోని పావలా డబ్బులు దాచుకుంటారు. తమకు పుట్టిన బిడ్డలను మంచిగా చదివించుకుంటారు. అపుడు చాలా మందికి సంక్షేమ పథకాలు ఇవ్వవలసిన అవసరం ఉండదు. అపుడు జనాలందరికీ కాక అర్హులెవరో వారికిస్తే సరిపోతుంది. ఇది చిన్న లాజిక్ కదా! దీనిని ప్రభుత్వాలు మిస్ అయితే ఎలా? కనక ముందు కుటుంబంలో ఒక్కరికి జాబ్ ఇవ్వండి. అది కూడా ఊరికనే ఇవ్వమని అడగడం లేదు. గత నాలుగున్నరేళ్ళుగా వాళ్ళు ప్రిపేరవుతున్నారు. మీరు నోటిఫికేషన్‌లు ఇస్తే పరీక్షలు రాసుకుంటారు. ప్రతిభ ద్వారానే జాబులు సాధిస్తారు. ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కసారి ఆలోచించండి. నోటిఫికేషన్‌లు వెలువడటంలో విపరీతమైన జాప్యాన్ని వారించండి. మీరిలాగే చేస్తే ఒక తరానికి అన్యాయం చేసినట్లే!.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 పరీక్ష మళ్లీ వాయిదా...

గ్రూప్-2 పరీక్ష మళ్లీ వాయిదా పడింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరీక్షను వాయిదా వేయాలని నిర్ణయించినట్టు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్ తెలిపారు. గ్రూప్- 2 పరీక్షలను 2024 జనవరి 6, 7వ తేదీల్లో నిర్వహించనున్నట్టు వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. నవంబర్ 2, 3వ తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగాల్సి ఉన్నది. అయితే.. నవంబర్ 3వ తేదీనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 3వ తేదీ నుంచే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన సమావేశంలో పరీక్ష నిర్వహణ, పరీక్ష కేంద్రాలు, బందోబస్తు, సిబ్బంది తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పరీక్ష వాయిదా వేస్తే జరుగబోయే పరిణామాలు ఏమిటి? అభ్యర్థులకు మేలు చేసేందుకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి? అనే అంశాలపై కమిషన్ ప్రధానంగా చర్చించింది. సిబ్బంది కేటాయింపు కష్టమని కమిషన్‌కు కలెక్టర్లు తెలిపారు. దీంతో ఎన్నికల హడావుడిలో పరీక్ష నిర్వహిస్తే అభ్యర్థులు ఇబ్బందులు పడతారనే భావనకు వచ్చిన కమిషన్.. గ్రూప్-2ను వాయిదా వేయాలని నిర్ణయించింది.

**783 ఉద్యోగాల భర్తీకి 5,51,943 దరఖాస్తులు**

తెలంగాణలో గ్రూప్-2 క్యాటగిరీ కింద 18 విభాగాల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రూప్-2కు అత్యధికంగా 5,51,943 దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 29, 30వ తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నట్టు ఫిబ్రవరి 28న కమిషన్ ప్రకటించింది. అదే నెలలో మరికొన్ని పరీక్షలు ఉండటంతో పరీక్ష వాయిదా వేయాలని అభ్యర్థులు కోరారు.

ఈ నేపథ్యంలో అభ్యర్థుల కోణంలో ఆలోచించిన రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను వాయిదా వేయాలని కమిషన్‌కు సూచించింది. దీంతో గ్రూప్-2ను నవంబర్ 2, 3వ తేదీల్లో నిర్వహించనున్నట్టు కమిషన్ వెల్లడించింది. అయితే, ఎన్నికల నోటిఫికేషన్ రావడం, నవంబర్ 3వ తేదీ నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో మరోసారి వాయిదా వేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది.

డిసెంబర్‌లో వేరే పరీక్షలు ఉండటంతో గ్రూప్-2ను వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించాలని నిర్ణయించింది.

**TS Police Constables Previous Paper (Held on 30-4-2023)**

# General English

**1. Fill in the blank with correct preposition in the following sentence.**

He gaped .................... some developed countries in wonder for their vast materialistic progress.

1. at 2. away
3. on 4. over

**2. Fill in the blank with correct preposition in the following sentence.**

Steve Jobs said, "Innovation distinguishes .................... a leader and a follower".

1. between 2. from
3. on 4. about

**3. Identify the correct passive form of the verb from the options given below to fill in the blank in the following sentence.**

A nation ............... (hold) together by shared beliefs and shared attitudes.

1. is held 2. were held
3. have been held 4. to be hold

**4. Fill in the blank with an appropriate form of the verb given in the brackets to make it a meaningful sentence.**

Unless you .................... (read) today, you cannot be a perfect person tomorrow.

1. are reading 2. read
3. had read 4. have read

**5. Identify the word with correct spelling from the options given below :**

1. Manoeuvre 2. Pronounciation
3. Consciencious 4. Changable.

**6. Identify the correct antonym of the underlined word in the following sentence.**

He was fishing for a squid with pals in shallow water.

1. Shoal 2. Superficial
3. Deep 4. Skin-deep

**7. Fill in the blank with an appropriate verb that agrees with the subject in the following sentence.**

One of the most important secrets to success ................, instead of being against something, be something.

1. is 2. are 3. has 4. does

**8. Fill in the blank with an appropriate article in the following sentence.**

Past glory and education don't count for much. We have to continuously sharpen .............axe.

1. an 2. the
3. a 4. No article is required

**9. Fill in the blank with an appropriate form of the verb given in brackets to make it a meaningful sentence.**

I .................. (pull) out my calculator before I added up all the money.

1. had pulled 2. have pulled
3. pulled 4. had been pulled

**10. Which of the following sentences is incorrect with reference to reported speech?**

1. The waiter asked if we wanted a table near the window.
2. The teacher asked the students how they wanted to the activity.
3. Shamir enquired where was the bus station.
4. The guard warned us not to enter the area.

**11. Fill in the blank with an appropriate form of the verb given in brackets to make it a meaningful sentence.**

She ..................... (hand) me a picture of sloppily drawn birthday cake last year.

1. have handed 2. had handed
3. handing 4. handed.

**12. Identify the correct idiom which means 'accurate information'?**

1. Chapter and verse
2. Closed chapter 3. Dead and buried
4. Caught in the crossfire

**13. What is the meaning of the idiom 'turn the clock back'?**



1. To restore something to a former condition
2. To waste time
3. To turn off the alarm clock
4. To do things with a jet speed in future.

**14. Fill in the blank with an appropriate pronoun that agrees with the subject in the following sentence.**

The biggest achievement of Digital India has been .......................... tremendous success in ensuring digital inclusion for all in India.

1. is 2. are
3. has 4. does

**15. Identify the grammatically incorrect sentence in passive voice from the options given below :**

1. These windows in my room really need to be cleaned soon.
2. The President is hoping to be elected for a second term.
3. Sheela and Swathi might have been invited to the party.
4. Raveendra has asked to make a presentation at the meeting by his team leader.

**16. Identify the correct form of the following sentence to be converted to direct speech.**

'They told us that they would start the admission process the following day'.

1. "We will start the admission process tomorrow", they told us.
2. We told them, "They will start the admission process tomorrow".
3. "We would start the admission process the next day", they told us.
4. We told them, "We had to start the admission process tomorrow".

**17. Fill in the blank with correct preposition in the following sentence.**

Great innovators believe that logic and imagination shake hands .............. each other.

1. with 2. to
3. of 4. on

**18. Identify the correct synonym of the underlined word in the following sentence.**

Illustrious people seem to light up everything around them.

1. Eminent 2. Obscure
3. Notorious 4. Obsessed

**19. Which of the following words has an incorrect spelling?**

1. Accommodate 2. Vacuum
3. Embarrass 4. Judgement

**20. Fill in the blank with an appropriate article in the following sentence.**

People without conviction do not take .............. stand.

1. A 2. An
3. No article is required 4. The

* Read the passage given below and answer the questions (from 21 to 25) that follow :

The beginning of this fun-filled season with the sun hidden behind the grey clouds brings cheer to many of us waiting eagerly to splash in the rains. Of course not everything about rain is glamorous. Especially when you think about endless traffic jams, the bad roads dotted with potholes, uncleared garbage and the spate of water borne diseases. Also viral infections like cold and cough make their presence felt. Most infectious diseases prevalent in the rainy season can be prevented by simply washing our hands regularly. Scrubbing hands regularly with water and soap can prevent us from contacting respiratory and diarrheal diseases. Kids have a lower level of immunity and hence hand washing becomes a crucial part of their lifestyle. When playing especially during monsoon seasons kids come into contact with germs and can unknowingly become infected simply by touching their nose, eyes or mouth. The food and drug administration states that the human influenza virus can survive on surfaces for upto eight hours, making people susceptible to catching it each time they touch the infected surface. Hence, repeated hand washing is required. To make the best of the rainy season, we should follow some simple guidelines. First of all, if we decide to get wet in rains, we should change into a dry set of clothes at the earliest. Also, we should keep raw food items at bay and wash vegetables and fruits thoroughly before use. Moreover, strict kitchen hygiene should be maintained in order to enjoy one of the most beautiful seasons of the year. Also, in order to have a trouble free rainy season home made fresh food should be given preference over the fast food sold in the market.

21. The passage suggests that small children should wash their hands .................... in the rainy season since they have lower immunity.

1. frequently
2. rarely 3. after every meal
4. before every meal

22. Besides maintaining kitchen hygiene, we should ............... so as to keep us disease free in the rainy season.

1. avoid raw fruits
2. enjoy raw fruits
3. avoid vegetables
4. consume more fruits and vegetables

23. After getting wet in rains we should put on dry cloths ................

1. as late as possible
2. whenever we like to
3. as early as possible
4. when we fall sick

24. The word in the passage which means the same as 'prone and vulnerable' is ...............

1. dotted 2. hygiene
3. susceptible 4. influenza

25. People wait for the rains since they can............. in it.

1. splash
2. have potholed roads
3. spate of water borne diseases
4. endless traffic jams.

**Answers**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.3 | 2.1 | 3.1 | 4.1 | 5.1 | 6.3 |
| 7.1 | 8.1 | 9.1 | 10.2 | 11.4 | 2.1 |
| 13.1 | 14.1 | 15.2 | 16.2 | 17.1 | 18.1 |
| 19.4 | 20.1 | 21.1 | 22.1 | 23.3 | 24.3 |
| 25.1 | | | | | |

సూర్య






# విద్య, ఉద్యోగ సమాచారం

**హాల్‌టికెట్లు**

తెలంగాణ రాష్ట్రంలో వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఇంజినీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులన్నింటినీ కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. ఇందుకు సంబంధించిన హాల్‌టికెట్లను తాజాగా టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అక్టోబర్ 14, 15 తేదీల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవల్సిందిగా టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. రాత పరీక్షలు అక్టోబర్ 18, 19, 20 తేదీల్లో రోజుకు రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు.

**ఐడీబీఐ అసిస్టెంట్ మేనేజర్ రాత పరీక్ష హాల్ టికెట్లు**

ఐడీబీఐ బ్యాంకులో దాదాపు 600అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ లేదా రోల్ నంబర్, పాస్‌వర్డ్ వివరాలు నమోదు చేసి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) ఈ పోస్టులను పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (పీజీడీబీఎఫ్) కోర్సు ద్వారా భర్తీ చేయనుంది. ఎంపికైన వారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పాటు పీజీడీబీఎఫ్ కోర్సులో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కోర్సు పూర్తి చేసుకున్నవారికి జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ (గ్రేడ్-ఓ) ఉద్యోగం సొంతమవుతుంది.

**తెలంగాణ డీఎస్సీ కు 'బీటెక్-బీఈడీ' అభ్యర్థులు అర్హులే!**

ఇటీవల తెలంగాణ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. టెట్ పరీక్షలో అర్హత సాధించిన వారం దరికీ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ కొలువులు సొంతం చేసుకునేందుకు అర్హత ఉంటుంది. బీఈడీ పూర్తి చేసిన బీటెక్ విద్యార్థులు కూడా ఇకపై డీఎస్సీ ఉపాధ్యాయ కొలువులకు పోటీపడొచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుత డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులకు వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) వాయిదా పడింది. కొత్త పరీక్షల షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తారు.

టీఆర్టీ కొత్త షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పరీక్షలు జరగొచ్చని భావిస్తున్నారు. జేఈఈ మెయిన్ కంటే ముందుగా స్లాట్లు దొరికితే జనవరి రెండో వారం నుంచి జనవరి 24వ తేదీలోపు జరపాలన్న యోచనలో విద్యాశాఖ ఉన్నట్లు తెలుస్తోంది. టీఆర్‌టీకి ఆన్‌లైన్ దరఖాస్తు గడువు అక్టోబర్ 21వ తేదీతో ముగియనుంది. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 వేల దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం పరీక్షలు వాయిదా పడటంతో దరఖాస్తు గడువు పొడిగించే అవకాశం ఉంది.

**NTPC పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**


కేంద్ర ప్రభుత్వ రంగం సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (NTPC) పలు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్‌లో భాగంగా ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది.

నోటిఫికేషన్‌లో భాగంగా మొత్తం 495 ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, మైనింగ్ వంటి విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా అక్టోబర్ 20వ తేదీని నిర్ణయించారు. కనీసం 65 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) పరీక్షలో అర్హత సాధించి ఉండాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు గేట్-2023 స్కోరు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ తదితరాలు ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. దరఖాస్తు చేసుకును అభ్యర్థుల వయసు 27 ఏళ్లు మించకూడదు. ఎంపికైన అభ్యర్థులకు జీతంగా నెలకు రూ.40,000 నుంచి రూ.1,40,000 వరకు చెల్లిస్తారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా అక్టోబర్ 20ని నిర్ణయించారు. పూర్తి వివరాలు, దరఖాస్తుల స్వీకరణ కోసం అధికారిక వెబ్‌సైట్‌ను https://www.ntpc.co.in చూడండి.

**ఐబీలో పోస్టుల భర్తీ**

ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ)లో ఉన్న పలు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉన్న అసిస్టెంట్ సెక్యూరిటీ, మోటార్ ట్రాన్స్‌పోర్ట్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయనున్నారు. నోటిఫికేషన్‌లో భాగంగా మొత్తం 677 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 362 సెక్యూరిటీ అసిస్టెంట్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ పోస్టులతో పాటు 315 మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు.. గుర్తింపు పొందిన బోర్డు నుంచి సెకండరీ స్కూల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. సెక్యూరిటీ అసిస్టెంట్, ఎగ్జిక్యూటివ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఇక మల్టీ టాస్కింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 25 ఏళ్లు మించకూడదు.



అన్‌రిజర్వ్‌డ్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు అప్లికేషన్ ఫీజుగా రూ. 500 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, మహిళలు రూ. 50 చెల్లిస్తే సరిపోతుంది. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. నవంబర్ 13 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ.

**ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు నవంబరు 30**

ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించే గడువును ఏపీ ఇంటర్ బోర్డు పొడిగించింది. ఈ మేరకు పరీక్ష ఫీజు చెల్లింపు గడువును నవంబరు 30 వరకు గడువు పొడిగిస్తూ ఇంటర్ విద్యామండలి ప్రకటించింది. స్థూల ప్రవేశాల నిష్పత్తి కోసం ప్రభుత్వం ఫెయిల్ అయిన ప్రైవేటు అభ్యర్థులు సైతం రెగ్యులర్‌గా చదివేందుకు అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. ఇంటర్‌లో హాజరు మినహాయింపునకు ఫీజు గడువు నవంబరు 30 వరకు పొడిగిస్తూ ప్రైవేటు విద్యార్థులకు వెసులుబాటు కల్పించింది. కాగా వచ్చే ఏడాది 2024 మార్చిలో నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులతోపాటు ప్రైవేటు విద్యార్థులు కూడా హాజరు కానున్నారు. వీరికి హాజరు మినహాయింపునిస్తూ ఇంటర్ విద్యామండలి ఆదేశాలు జారీ చేసింది. దీనికోసం నవంబరు 30 లోపు ప్రైవేటు విద్యార్థులు రూ.1500 ఫీజు చెల్లించాలని బోర్డు సూచించింది. రూ.500తో ఆలస్యరుసుముతో డిసెంబరు 31వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు బోర్డు ఈ సందర్భంగా తన ప్రకటనలో తెల్పింది.

**ఆర్‌బీఐలో 450 అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీ**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 450 అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి రాత పరీక్షల తేదీలను తాజాగా విడుదల చేసింది. గతంలో ఇచ్చిన తేదీలకు బదులుగా కొత్త పరీక్ష తేదీలను ఆర్‌బీఐ ప్రకటించింది. తాజా ప్రకటన ప్రకారం ప్రిలిమినరీ పరీక్షను నవంబర్ 18, 19 తేదీల్లో నిర్వహించనుంది. ఇక మెయిన్ పరీక్షను డిసెంబర్ 31వ తేదీన నిర్వహించనున్నట్లు ఈ మేరకు ఆర్బీఐ వెల్లడించింది.

ముంబయి ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వీస్ బోర్డు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఆర్‌బీఐ శాఖల్లో 450 అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులను ప్రిలిమినరీ, మెయిన్ రాత పరీక్షలు, లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ద్వారా భర్తీ చేయనుంది. నియామక ప్రక్రియలో మెరిట్ కనబరచిన అభ్యర్థులు దేశవ్యాప్తంగా ఉన్న ఆర్‌బీఐ శాఖల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఉద్యోగాలు పొందిన వారు నెలకు రూ.20,700 నుంచి రూ.55,700 వరకు జీతంగా అందుకుంటారు.

**ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ దరఖాస్తు గడువు పొడిగింపు**

దేశవ్యాప్తంగా ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో 10,391 బోధన, బోధనేతర ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పొడిగిస్తున్నట్లు నెస్ట్ ఓ ప్రకటనలో తెల్పింది.

ఈ నోటిఫికేషన్ కింద ప్రిన్సిపల్, పీజీటీ, జూనియర్ సెక్రెటేరియట్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులకు జులై 31వ తేదీతో దరఖాస్తు గడువు ముగిసింది. 6,329 టీజీటీ, హాస్టల్ వార్డెన్ పోస్టులకు ఆగస్టు 18న దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. అయితే అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు తాజాగా దరఖాస్తు గడువును అక్టోబర్ 19 పొడిగిస్తూ ప్రకటన వెలువరించింది.

## 'ప్రజ్ఞ' అండతో కానిస్టేబుల్ కొలువు సాధించాం..



**సమాజ రక్షణలో భాగం అవుతునందుకు సంతోషంగా ఉంది**

పేరు: పాదం ప్రవంతి.

అమ్మ- నాన్న: భాగ్య- శంకర్.

నాన్న కూలి పని చేస్తూ నన్ను , తమ్ముణ్ణి చదివించారు.

మొన్న విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక అయ్యా ను. గతంలో రెండు సార్లు పరీక్షరాసి విఫలమయ్యాను. అయిన నిరుత్సాహ పడలేదు. మూడవ సారి చాలా కష్టపడి ఉద్యోగం సాధించాను.

నాకు సృష్టి ఇన్స్టిట్యూట్, సూర్య (ప్రజ్ఞ) పత్రిక మ్యాగజైన్లు చాలా ఉపయోగ పడినాయి. అలాగే జాగ్రఫీ ఫ్యాకల్టీ పాదం సుధాకర్ సర్ సబ్జెక్ట్ సలహాలు కూడా ఎంతో తోడ్పడ్డాయి. ఈ ఉద్యోగ ప్రయత్నంలో పేదరికాన్ని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాను. మా తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు నమ్మకుండా నన్ను ప్రోత్సహించి ఉద్యోగం రావడంలో కీలక పాత్ర పోషించారు. మా తమ్ముడు కూడా ఆర్థికంగా సహాయం చేయడం వలన నేను ఈ ఉద్యోగం సాధించాను.

నేను సమాజ రక్షణలో భాగం అవుతునందుకు చాలా సంతోషంగా ఉంది.



**అమ్మ నాన్న ల ప్రోత్సహం తోనే ఉద్యోగం**

పేరు: తిప్పని మానస

అమ్మ- నాన్న: శంకరమ్మ- పెద్దులు.

నాన్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి.

మొదటి రెండు సార్లు ప్రయత్నించి ఫైనల్ కి వచ్చి కొద్ది మార్కుల తేడాతో జాబ్ రాలేదు, అయిన నిరుత్సాహ పడకుండా కష్టపడి చదివి పట్టుదలతో ఈసారి విడుదల అయిన కానిస్టేబుల్ ఫలితాలలో A.R కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాను. నా ఈ ప్రయత్నం లో అమ్మ నాన్న ల ప్రోత్సహం తోనే ఉద్యోగం సాధించాను. ఆడపిల్లలని చిన్న చూపు చూడకుండా వారికి కూడా సరైన ప్రోత్సహం అందిస్తే అనేక అవకాశాలను అందిపుచ్చుకుంటారు. ప్రిలిమినరీ పరీక్షల కోసం సృష్టి ఇన్స్టిట్యూట్, మెయిన్స్ కోసం యూనిక్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకున్నాను. పోలీస్ యూనిఫామ్ వేసుకోవడం అనేది నా చిన్నప్పటి కల. ఈ కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉన్నది. ఈ ప్రిపరేషన్ ఆపకుండా ఇలానే కొనసాగిస్తూ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఈ ప్రిపరేషన్ లో సూర్య పత్రిక మ్యాగజైన్ కూడా ఎంతో ఉపయోగపడింది. పాదం సుధాకర్ సర్ సలహాలు, సూచనలు కూడా నా ప్రిపరేషన్ లో భాగం అయింది.



**పిన్ని ప్రోత్సాహంతో...**

పేరు: రౌతు మౌనిక.

అమ్మ నాన్న: ఉమతిరుపతిరావు.

అమ్మచిన్నప్పుడే చనిపోతే అమ్మమ్మ వాళ్ళ ఇంట్లోనే ఉండి చదువుకున్నాను. పిన్ని, బాబాయ్ వాళ్ళ ప్రోత్సాహంతోనే సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాను. అలాగే సూర్య(ప్రజ్ఞ) పత్రికలలో వచ్చే ఆర్టికల్ బాగా ఉపయోగపడ్డాయి.

**ఆంధ్రప్రదేశ్ ఎస్ఐ ఆన్సర్ కీ విడుదల**


ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సై తుది రాత పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 31,193మంది అభ్యర్థులు అర్హత సాధించారు. పరీక్షలు ముగిసిన మురుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీలను ఏపీ పోలీస్ నియామక మండలి (ఏపీఎస్ ఎల్‌పీఆర్‌బీ) విడుదల చేసింది. ప్రిలిమినరీ ఆన్సర్ కీలో సమాధానాలపై అక్టోబర్ 18వ తేదీ సాయంత్రం 5గంటలలోగా అభ్యంతరాలు నిర్ణీత ఫార్మాట్‌లో మెయిల్ ద్వారా మాత్రమే తెలియజేయాలని బోర్డు సూచించింది. ప్రైమరీ కీపై వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం తుది కీతో పాటు ఫలితాలు కూడా బోర్డు విడుదల చేయనుంది.

మొత్తం 411 ఎస్సై ఉద్యోగాల భర్తీకి ఏపీఎస్ ఎల్‌పీఆర్‌బీ ఇటీవల శారీరక కొలతలు నిర్వహి ంచిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఇటీవల వెలువరించింది. పీఎంటీ, పీఈటీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈనెల 14, 15 తేదీల్లో మెయిన్ రాత పరీక్షలు నిర్వహించింది. ఎస్సై మెయిన్స్ పరీక్షలు మొత్తం 4 పేపర్లకు నిర్వహించారు. రెండు పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో, రెండు పేపర్లు డిస్క్రిప్టివ్ విధానంలో జరిగాయి. ఈ పరీక్షలకు సంబంధించిన ఆన్సర్ కీలను బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

APPSC, TSPSC DSC, SI of Police
గ్రామ సచివాలయ ఉద్యోగాలు

# జనరల్ సైన్స్ బయాలజి

## వ్యాధులు-రకాలు-లక్షణాలు



**వ్యాధులు**

✧ సక్రమంగా పనిచేసే శరీర విధులను తాత్కాలికంగా గాని శాశ్వతంగా గాని కల్లోలపరిచే పరిస్థితిని 'వ్యాధి' అంటారు. వ్యాధులు రెండు రకాలు. 1) సంక్రమణ వ్యాధులు (2) అసంక్రమణ వ్యాధులు (3) అంటువ్యాధులు (4) సాంక్రమిక వ్యాధులు.

1. **సంక్రమణ వ్యాధులు:** ఒకవ్యక్తి నుండి మరొకవ్యక్తికి వ్యాపించే వ్యాధులను సంక్రమణ వ్యాధులు అంటారు.
   ఉదా. : మలేరియా, బోదకాలు, టైఫాయిడ్
2. **అసంక్రమణ వ్యాధులు :** ఒక వ్యక్తి నుండి ఇతరులకు వ్యాపించని వ్యాధులను 'అసంక్రమణ వ్యాధులు అంటారు.
   ఉదా. : జన్యురుగ్మతలు, మూత్రపిండ సమస్యలు.
3. **అంటువ్యాధులు** : ఒక వ్యక్తి లేదా జంతువు నుండి మరొకరికి లేదా ఉపరితలం నుండి ఒక వ్యక్తికి వ్యాపించే వ్యాధిని అంటువ్యాధి అంటారు. ఇవి బాక్టీరియా, వైరస్, పరాన్నజీవుల ద్వారా సంక్రమిస్తాయి.
   ఉదా : కలరా, క్షయ, ఆటలమ్మ

✧ అస్వస్థతకు గురైన వ్యక్తి నుండి సూక్ష్మజీవులను అతిథేయిలోనికి ప్రవేశింపజేసే జీవులను 'వాహకాలు' అంటారు.

✧ వేర్వేరు జాతులకు చెందిన రెండు జీవుల మధ్య సహవాసం ఏర్పడినపుడు అందులో ఒక జీవి రెండోదానికి నష్టం కలిగిస్తూ తాను లాభం పొందుతూ జీవిస్తుంది. లాభం పొందని జీవిని పరాన్నజీవి అంటారు. పరాన్నజీవికి ఆహారం, ఆశ్రయం అందించే జీవిని అతిథేయి అంటారు. వ్యాధికారక జీవులు శరీరంలో ప్రవేశించినది మొదలు వ్యాధి లక్షణాలు కనిపించేంతవరకు ఉండే కాలాన్ని పొదిగేకాలం అంటారు. మానవునికి బాక్టీరియాలు, వైరస్‌లు వివిధరకాల పరాన్నజీవులు అనేక వ్యాధులు కలిగిస్తాయి.

**బాక్టీరియా వ్యాధులు**

1. **కలరా :** ఇది 'విబ్రియోకలరా' అనే బాక్టీరియా వల్ల సంక్రమిస్తుంది. ఈగలు, దోమలు, కలుషిత ఆహారం, నీరు, మలం వ్యాధి వాహకాలుగా పనిచేస్తాయి. వాంతులు, నీళ్ళ విరేచనాలు, కండరాల నొప్పులు వ్యాధి లక్షణాలుగా ఉంటాయి.
2. **కుష్టు :** ఇది 'మైక్రో బాక్టీరియా లెప్రె' అనే బాక్టీరియా వల్ల సంక్రమిస్తుంది. ఈ వ్యాధిని 'హన్‌సన్' వ్యాధి అని కూడా అంటారు. వ్యాధి సోకిన వ్యక్తులతో దీర్ఘకాలికంగా సన్నిహితంగా ఉండటం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది.

✧ ప్రారంభదశలో అలసట, ఆకలి తగ్గడం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. తదుపరి నల్లని మచ్చలు ఏర్పడతాయి. చర్మంపై మచ్చలు రావడం, పుండ్లు, స్పర్శ లేకపోవడం ఈ వ్యాధిలో ప్రధాన లక్షణాలు.

✧ ఈ వ్యాధిని 'ఫ్లోరోసెంట్ లెప్రసీ యాంటీబాడీ ఎబ్ జాస్టన్' పరిక్ష ద్వారా నిర్ధారిస్తారు.

3. **క్షయ :** ఇది 'మైకో బాక్టీరియం ట్యుబర్క్యులోసిస్' అను బాక్టీరియం వల్ల సంక్రమిస్తుంది. గాలి, ఈగలు వ్యాధి వాహకాలుగా పనిచేస్తాయి.

✧ సాయంత్రం సమయంలో శ్లేష్మంతో కూడిన దగ్గు, అలసట, బరువు తగ్గడం, దగ్గినపుడు తెమడ రావటం ఈ వ్యాధి లక్షణం.

✧ ఈ వ్యాధి నిర్ధారణకు 'మాంటెక్స్' పరీక్ష నిర్వహిస్తారు. బిసిజి టీకా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.

4. **డిఫ్తీరియా:** 'కార్ని బాక్టీరియం డిఫ్తీరియా' అను బాక్టీరియం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. దీనిని వంగుడు వ్యాధి అని కూడా అందురు.

✧ ప్రత్యక్ష స్పర్శ, కలుషిత ఆహారం, బాక్టీరియా సోకిన శ్వాసనాళం నుండి వచ్చే తుంపరలు ఈ వ్యాధి వాహకాలు.

✧ జ్వరం, వాంతులు, గొంతులో గాయం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది ఈ వ్యాధి లక్షణాలు.

✧ ఈ వ్యాధి నిర్ధారణకు 'షీక్ టెస్ట్' నిర్వహిస్తారు. డిపిటి టీకా తీసుకోవటం ద్వారా నిరోధించవచ్చు.

5. **కోరింతదగ్గు :** ఇది 'హీమోఫిల్లస్ పెర్టుసిస్' అను బాక్టీరియం వల్ల కలుగుతుంది. తుమ్మినప్పుడు, దగ్గినపుడు బాక్టీరియా గాలిలోనికి వ్యాపిస్తుంది.

✧ చలి, పొడిదగ్గు, ఎగశ్వాస ఈ వ్యాధి లక్షణాలు. దగ్గు ఎక్కువగా వస్తూ చివరలో 'ఉఫ్' అను శబ్దం రావటం వల్ల దీన్ని ఊపింగ్ కాఫ్ అని అంటారు.

6. **టైఫాయిడ్ :** ఇది 'సాల్మొనెల్లా టైఫే' అను బాక్టీరియం వల్ల సంక్రమిస్తుంది. దీనిని 'ఎంటరిక్ జ్వరం' అని కూడా అంటారు.

✧ ఈగలు, కలుషిత ఆహారం, కలుషిత నీరు, వ్యాధి వాహకాలుగా పనిచేస్తాయి. విడువని జ్వరంతో శరీరం ప్రభావితమౌతుంది.

✧ ఈ వ్యాధి నిర్ధారణకు 'వైడల్ టెస్ట్'ను నిర్వహిస్తారు. ఇవేకాక న్యుమోనియా, ధనుర్వాతం, బొటులిజం తదితర వ్యాధులు బాక్టీరియాల వల్ల కలుగుతాయి.

**వైరస్ వ్యాధులు**

1. **తట్టు :** ఇది 'పారామిక్సో వైరస్' వల్ల సంక్రమిస్తుంది. ఈ వ్యాధిని మరియొక పేరుతో 'రుబియోల' అంటారు.

✧ దగ్గు, జ్వరం, జలుబు, కళ్ళు ఎరుపెక్కి నీరు కారడం ఈ వ్యాధి లక్షణాలు.

✧ ఎమ్ఎమ్ఆర్ టీకా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.

2. **ఆటలమ్మ :** ఇది 'వెరిస్టిల్లా జోస్టర్' అను వైరస్ వల్ల సంక్రమిస్తుంది. ఇది పదేళ్ళలోపు పిల్లల్లో సాధారణంగా కనిపించే అంటువ్యాధి.
3. **గవదబిళ్ళలు** : ఇది 'మిక్సోవైరస్ పెరోటైడిస్' అను వైరస్ వల్ల సంక్రమిస్తుంది. చెవి భాగంలో ఉండే లాలాజల గ్రంథి అయిన పెరోటెడ్ గ్రంధి వాపునకు గురై నొప్పిగా ఉంటుంది. ఆహారం మింగడం కష్టమౌతుంది.
4. **కామెర్లు :** ఇది 'హెపటైటెస్' అనువైరస్ వల్ల సంక్రమిస్తుంది. చర్మం, మూత్రం, కంటిలోని తెల్లనిగుడ్డు పసుపుపచ్చగా మారతాయి. కలుషితమైన సిరంజిలు, రక్తమార్పిడి వల్ల ఈ వ్యాధి సోకుతుంది.
5. **డెంగ్యూ:** ఇది ఫ్లావి వైరస్ వల్ల సంభవిస్తుంది. ఈ వైరస్ వల్ల రక్తఫలకికల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. తీవ్రజ్వరం, ఒంటినొప్పులు, చర్మంపై దద్దురులు, చిగుళ్ళ నుండి రక్తం కారడం ఈ వ్యాధి లక్షణం
6. **మెదడువాపు :** ఇది అర్బోవైరస్ వల్ల కలుగుతుంది. ఇది 12 సంవత్సరాల పిల్లలలోపు, ముసలివారిలో పందుల ద్వారా వ్యాపిస్తుంది. దీనివల్ల మెదడు వాచి ఫిట్స్, కోమా కలుగుతాయి. జె.ఇ. వాక్సిన్ ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.

**పరాన్నజీవులు-వ్యాధులు**

1. **అమీబియాసిస్ :** ఇది 'ఎంటమీబా హిస్టాలిటికా' అను ప్రోటోజోవన్ పరాన్నజీవి వలన సంక్రమిస్తుంది. కలుషిత ఆహారం, నీటివల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈగలు, బొద్దింకలు యాంత్రిక వాహకాలుగా పనిచేస్తాయి. అమీబిక్ విరేచనాలు కలుగుతాయి.
2. **మలేరియా:** ఇది 'ప్లాస్మోడియం' అను పరాన్నజీవి వల్ల సంక్రమిస్తుంది. రెండు అతిథేయిలలో తన జీవిత చక్రాన్ని పూర్తి చేస్తుంది. ప్రాథమిక అతిధేయి ఆడఎనాఫిలస్ దోమ. ద్వితీయ అతిధేయి మానవుడు. చలిజ్వరం,తలనొప్పి, ఒళ్ళు నొప్పులు రోగ లక్షణాలు.
3. **ఆస్కోరియాసిస్ :** ఆస్కారిస్ లుంబ్రికాయిడిస్ అను ప్లాటిహెల్మింథీస్ పరాన్నజీవి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. పచ్చి కూరగాయలతో పాటు పరిపక్వమైన అండాలు (ఆస్కారిస్) దేహంలోనికి ప్రవేశించడం వల్ల ఈ వ్యాధి సోకుతుంది. ఊపిరి తిత్తుల్లో చేరిన లార్వా వల్ల న్యూమోనియా వ్యాధి సంక్రమిస్తుంది.
4. **బోదకాలు (ఫైలేరియాసిస్) :** ఉచరేరియా బాంక్రోఫ్టి అను పరాన్నజీవి వల్ల ఇది సంక్రమిస్తుంది. ఆడ క్యూలెక్స్ దోమ కాటువల్ల ఇది ఒకరినుండి మరొకరికి వ్యాపిస్తుంది. శోషరస నాళాలు, శోషరస గ్రంధుల వాపు ఈ వ్యాధిలో గమనించవచ్చు.

✧ కాళ్ళు, చేతులు, ముష్కగోణి (స్కోటమ్), స్తనం, ముంజేయి, కొన్ని భాగాలు విపరీతంగా లావవుతాయి.

| వ్యాధులు | దినోత్సవాలు |
|---|---|
| కుష్టు | జనవరి 30 |
| క్షయ | మార్చి 24 |
| మలేరియా | ఏప్రిల్ 24 |
| హెపటైటిస్ | జులై 28 |
| న్యూమోనియా | నవంబరు 12 |

5. **టీనియాసిస్:**టీనియా సోలియం (బద్దెపురుగు) ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఇది పంది మాంసం ద్వారా మానవునిలోనికి ప్రవేశించును. దీనిద్వారా అలసట, బలహీనత, జ్వరం కలుగుతాయి.
6. **లెప్టోస్పైరోసిస్ :** లెప్టోస్పైరా అను బాక్టీరియం వల్ల ఈ వ్యాధి కలుగుతుంది. వ్యాధి సోకిన జంతువుల యొక్క మూత్రం ద్వారా పొడి శీతోష్ణస్థితి పరిస్థితులలో ఇది వ్యాపిస్తుంది. కాలేయం, మూత్రపిండాలు దెబ్బ తింటాయి.



ఏవీ సుధాకర్
స్కూల్ అసిస్టెంట్
ZPHS, లింగంపల్లి.

# జగనన్న సివిల్స్ ప్రోత్సాహక పథకం

**ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. జగనన్న సివిల్స్ ప్రోత్సాహకం పేరుతో ఈ నూతన పథకం అమల్లోకి తెచ్చారు. సివిల్స్ పరీక్షల్లో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ ప్రిపేర్ అయ్యేందుకు లక్ష రూపాయలు, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు అవసరమైన కోచింగ్‌కోసం 50వేల ఆర్థికసాయం అందిస్తారు. దీని వివరాలు తెలుసుకుందాం....**




జగనన్న సివిల్స్ ప్రోత్సాహక పథకం ప్రవేశపెడుతూ విధివిధానాలతో జీవో ఎంఎస్ 58ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఈ పథకం వర్తిస్తుంది. సివిల్స్ పరీక్షల్లో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించనుంది ప్రభుత్వం. ఇక మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు అవసరమైన కోచింగ్, ఇతర అవసరాల కోసం 50 వేల ఆర్థిక సాయం అందిస్తారు. పథకానికి ఎలాంటి అర్హతలుండాలనే దానిపై జీవోలో కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఆర్థికంగా వెనుకబడిన, ఈబీసీ వర్గాలకు పథకం వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

**పథకం పొందేందుకు అర్హతలు ..**

- సివిల్స్ పరీక్షలు క్వాలిఫై అయిన వారికి పథకం వర్తిస్తుంది.
- అభ్యర్థుల కుటుంబాల వార్షిక ఆదాయపరిమితి 8 లక్షలకు మించకూడదు.
- అభ్యర్థుల కుటుంబాలకు 10 ఎకరాలలోపు మాగాణి లేదా 25 ఎకరాల లోపు మెట్ట భూమి మాత్రమే ఉండాలి.
- కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉండకూడదు.
- జగనన్న సివిల్స్ ప్రోత్సాహం పథకం లబ్ధి పొందడానికి అభ్యర్థులు తాము సివిల్స్ ప్రిలిమ్స్,మెయిన్స్‌లో అర్హత సాధించినట్లు రుజువు చూపించాలి.
- సివిల్స్ ఫలితాలు విడుదలైన 15రోజుల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

సూర్య

బుధవారం 18 | అక్టోబర్ | 2023

# పాలస్తీనా సంక్షోభం...పట్టు సాధించే దెవరు..?

**హమాస్ మూర్ఖత్వంతో చేసిన రాకెట్ దాడుల ఫలితంగా ఇజ్రాయిల్ నెత్తురోడింది. ప్రతీకారంగా ఇజ్రాయిల్ 'గాజా'ను అష్ట దిగ్బంధం చేసి ప్రజలకు నీరు, ఆహారం, మందులు దొరకకుండా చేసి ప్రజలు ఆకలితో అలమటించేలా చేస్తోంది. హమాస్‌ను పూర్తిగా మట్టుపెట్టాలని భూతల దాడికి సిద్ధమైంది. పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకు రావటానికి భారత ప్రభుత్వం 'ఆపరేషన్ అజయ్' పేరుతో ప్రజలను తరలిస్తోంది. 'అజయ్' విజయవంతమైంది. మరి యుద్ధంలో మూర్ఖంగా మొండితనంతో పోరాడుతున్న హమాస్ గెలుస్తుందా లేక ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇజ్రాయిల్ గెలుస్తుందా.....ముందుగా ఈ సమస్య పూర్వాపరాలు తెలుసుకుందాం!.**

పాలస్తీనాలోని గాజాలో అధికారంలో ఉన్న పాలస్తీనా సాయుధ సంస్థ హమాస్ గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్‌పై వేలాది రాకెట్లను ప్రయోగించింది. హమాస్ సాయుధులు ఇజ్రాయెల్ లోకి ప్రవేశించి పౌరులపై కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో, హమాస్ రాకెట్ దాడుల్లో సుమారు 200 మంది వరకు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈభయంకరమైన యుద్ధం లో వందలాది మంది మరణిస్తున్నారు. వేలాది మంది గాయపడుతున్నారు. పరిస్థితి రోజు రోజుకి దారుణంగా ఉండడంతో భారతదేశం ఇజ్రాయెల్ నుండి భారతీ యులను తిరిగి తీసుకువచ్చే పని ముమ్మరం చేస్తోంది. ప్రస్తుతం పాలస్తీనా గ్రూప్ హమాస్‌తో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్ దేశంలో 20,000 మందికి పైగా భారతీయులు నివసిస్తున్నారు.

**ప్రపంచంలోనే అత్యంత పురాతన సంఘర్షణ**

పాలస్తీనా వివాదం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, కొనసాగుతున్న సంఘర్షణలలో ఒకటి. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి అనేక కారణాలున్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న రక్తపాత సంఘర్షణను అర్థం చేసుకోవాలంటే, ఆ స్థలం, దానితో సంబంధం ఉన్న వ్యక్తుల నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలి. ప్రస్తుత సంఘర్షణకు 20వ శతాబ్దంలో మూలాలు ఉన్నప్పటికీ, ఈ ప్రాంతానికి చెందిన పురాతన చరిత్రను కూడా తెలుసుకోవాలి. అక్కడి మతపరమైన,చారిత్రక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి.

**పురాతన చరిత్ర**

క్రీస్తుపూర్వం ఆరవశతాబ్దంలో, జెరూసలేంను బాబిలోనియన్లు స్వాధీనం చేసుకున్నారు. యూదులు బాబిలోన్‌కు బహిష్కరించబడ్డారు. అనేక శతాబ్దాల వరకు, ఇజ్రాయెల్ ప్రాంతాన్ని పర్షియన్లు, రోమన్లు, గ్రీకులు, అరబ్బులు, ఫాతిమిడ్లు, సెల్జుక్ టర్క్స్, క్రూసేడర్లు, ఈజిప్షియన్లు, మామ్లుక్స్ మరియు చివరకు ఒట్టోమన్లు వంటి అనేక సమూహాలు పాలించబడ్డాయి.

19వ శతాబ్దంలో, ఆస్ట్రో-హంగేరియన్ యూదు పాత్రికేయుడు, థియోడర్ హెర్జల్, యూదుల కోసం పాలస్తీనాలో యూదుల మాతృభూమి ఆలోచనను ప్రచారం చేశాడు. మే 1948లో, డేవిడ్ బెన్ గురియన్ ప్రధాన మంత్రిగా ఇజ్రాయెల్ స్వతంత్ర దేశంగా ప్రకటించబడింది.

**ఇజ్రాయెల్-పాలస్తీనా భౌగోళిక స్థితి ఏమిటి?**

ఇజ్రాయెల్ పశ్చిమాసియాలోని ఒక చిన్న దేశం, ఇజ్రాయెల్ పశ్చిమాన మధ్యధరా సముద్రం, దక్షిణాన ఈజిప్ట్, తూర్పున జోర్డాన్, సిరియా, ఉత్తరాన లెబనాన్ సరిహద్దులుగా కలిగి ఉన్నది. వెస్ట్ బ్యాంక్ దాని తూర్పు భాగంలో ఉంది. ఇక్కడ 'పాలస్తీనా నేషనల్ అథారిటీ' పాలస్తీనా ప్రజల కోసం ప్రభుత్వాన్ని నడుపుతుంది. దీనిని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించింది. ఇజ్రాయెల్ కు నైరుతి భాగంలో ఒక స్ట్రిప్ ఉంది. దాని చుట్టూ రెండు వైపులా ఇజ్రాయెల్, ఒక వైపు మధ్యధరా సముద్రం, మరొక వైపు ఈజిప్ట్ ఉన్నాయి. దీనిని గాజా స్ట్రిప్




అంటారు. వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్‌లను పాలస్తీనా అని పిలుస్తారు. ఫతా వెస్ట్ బ్యాంక్‌లో ప్రభుత్వాన్ని నడుపుతోంది. గాజా స్ట్రిప్ హమాస్ ఆధీనంలో ఉంది. వెస్ట్ బ్యాంక్‌కు కాస్త దూరంగా ఉన్న గాజా స్ట్రిప్‌పై పాలస్తీనా ప్రభుత్వానికి నియంత్రణ లేదు. 2007లో తిరుగుబాటు అనంతరం ఆ ప్రాంతాన్ని హమాస్ తన ఆధీనంలోకి తీసుకుంది. అప్పటి నుంచి హమాస్ పాలనే కొనసాగుతోంది.

**ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం ఏమిటి?**

ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం 100 సంవత్సరాలకు పైబడింది. మొదటి ప్రపంచ యుద్ధంలో ఒట్టోమన్ సుల్తానేట్ ఓటమి తరువాత, పాలస్తీనా అని పిలువబడే భాగాన్ని బ్రిటన్ స్వాధీనం చేసుకుంది. అప్పట్లో ఇజ్రాయెల్ అనే దేశమే లేదు. ఇజ్రాయెల్ నుంచి వెస్ట్ బ్యాంక్ వరకు ఉన్న ప్రాంతాన్ని పాలస్తీనా భూభాగం అని పిలిచేవారు.

పాలస్తీనాను యూదు ప్రజలకు 'జాతీయ నివాసం'గా ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ సమాజం బ్రిటన్‌ను కోరడంతో పాలస్తీనియన్లు, యూదుల మధ్య వివాదం మొదలైంది. ఇది తమ పూర్వీకుల ఇల్లు అని యూదులు విశ్వసించారు. మరోవైపు, పాలస్తీనా అరబ్బులు ఇక్కడ పాలస్తీనా పేరుతో కొత్త దేశాన్ని సృష్టించాలని కోరుకున్నారు. కొత్త దేశాన్ని ఏర్పాటు చేయాలనే బ్రిటన్ ఎత్తుగడను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విధంగా పాలస్తీనా-ఇజ్రాయెల్ వివాదం మొదలైంది.

1920-1940 మధ్య యూరప్‌లో యూదులపై దురాగతాలు జరిగాయి. ఎక్కడెక్కడో ఉన్న యూదులు మాతృభూమిని వెతుక్కుంటూ ఇక్కడికి రావడం ప్రారంభించారు. ఇది తమ మాతృభూమి అని, ఇక్కడే తమ సొంత దేశాన్ని సృష్టిస్తామని యూదులు విశ్వసించారు. ఆ సమయంలో యూదులు, పాలస్తీనియన్ల మధ్య హింస కూడా జరిగింది. 1947లో ఐక్యరాజ్యసమితి యూదులు, అరబ్బుల కోసం ప్రత్యేక దేశాలను సృష్టించేందుకు పిలుపునిచ్చింది. జెరూసలేంను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని ఐక్యరాజ్యసమితి హామీ ఇచ్చింది.

ఐక్యరాజ్యసమితి చేసిన ఈ ప్రకటనను యూదులు అంగీకరించినప్పటికీ, అరబ్ ప్రజలు వ్యతిరేకించారు. ఈ కారణంగా ఇది ఎప్పుడూ అమలు కాలేదు. ఈ సమస్యను బ్రిటన్ పరిష్కరించలేక అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత 1948లో యూదు నాయకులు ఇజ్రాయెల్‌ను సృష్టిస్తున్నట్లు ప్రకటించారు. పాలస్తీనియన్లు దీనిని వ్యతిరేకించారు. ఇరుపక్షాల మధ్య మొదటి యుద్ధం ప్రారంభమైంది.

**ప్రస్తుత సంక్షోభం**

హమాస్ మెరుపు రాకెట్ల దాడికి ప్రతిగా ఇజ్రాయెల్ 'గాజా'ను అష్టదిగ్బంధనం చేసింది. 24గంటల్లోగా గాజాను ఖాళీ చేసి వెళ్ళిపోవాలని విమానాల నుండి కరపత్రాలు జారవిడిచింది. ప్రస్తుతం ఆహారం, నీరు దొరకక గాజా ప్రజలు అల్లాడుతున్నారు. ఇజ్రాయిల్ హెచ్చరికకు భయపడి ఉత్తర గాజాను ఖాళీ చేసి వెళుతున్న వారిని హమాస్ అడ్డుకుంటున్నది. ప్రజలను రక్షణ కవచాలుగా చేసుకోవాలన్నది వారి ఆలోచన. ప్రపంచంలోనే అత్యంత జనసాంద్రత గల పట్టణాల్లో



గాజా ఒకటి. అందుకే హమాస్ మిలిటెంట్లను ఏరివేయటానికి ఇజ్రాయిల్ పౌరులను 'గాజా' నుండి ఖాళీ చేయించాలని చూస్తోంది.

ఇప్పటికే ఇజ్రాయిల్ గాజాపై బాంబుల వర్షం కురిపిస్తోంది. దాదాపు 3లక్షల మంది సైన్యం గాజా సరిహద్దులలో ఉంది. హమాస్‌కు దాదాపు 30వేల సైన్యం మాత్రమే ఉంది. ఇజ్రాయిల్ సైనికశక్తి, ఆయుధాల ముందు 'హమాస్' పసికూనే. అంటే గాజాను ఆక్రమించుకోవటం ఇజ్రాయిల్‌కు పెద్ద కష్టం కాదు.

**ప్రపంచ స్పందన :**

మొదటయుద్ధం ప్రారంభించినది 'హమాస్' కావటంతో ఇజ్రాయిల్ గాజాపై చేసే దాడులను ప్రతీకార దాడులుగా, తమ ఆత్మరక్షణ కోసం చేస్తున్న పనిగా సమర్థించుకుంటోన్నది. ఇస్లామిక్ దేశాలు పైకి పాలస్తీనాను సమర్థిస్తున్నప్పటికీ అవి రెండుగా చీలిపోయాయి. కొన్ని దేశాలు ఇజ్రాయిల్‌పై మెతక వైఖరి అవలంబిస్తున్నాయి. అమెరికా ఎప్పటిలాగే ఇజ్రాయిల్‌కు పూర్తిగా అండగా నిలుస్తోంది. అమెరికా తననౌకా దళాన్ని కాపలా పంపడంతో పాటు అన్నివిధాలా అభయహస్తం అందిస్తోంది. బ్రిటన్, ఫ్రాన్స్ తదితర దేశాలు ఇజ్రా యెల్‌కు అండగా ఉన్నాయి. చైనా మాత్రం ఇజ్రాయిల్ దాడులను ఖండించింది. భారతదేశం హమాస్ దాడిని తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్‌కు అండగా నిలుస్తామని తెలిపింది.ఐతే పాలస్తీనా ప్రాంతంలో ఆదేశ స్వయంప్రతిపత్తి కాపాడాలని, చర్చల ద్వారా శాంతి యుతంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది.

**ఇజ్రాయిల్ లోని భారతీయుల కోసం "ఆపరేషన్ అజయ్"**

ఇజ్రాయిల్ పై పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ రాకెట్ దాడులు పూర్తిస్థాయి యుద్ధంగా మారిన నేపథ్యంలో భారతదేశం, ఇజ్రాయిల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకురావటంకోసం ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ను విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పర్యవేక్షిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక చార్టర్ విమానాలు, ఇతర ఏర్పాట్లు చేశారు.

**భస్మాసుర హస్తం :**

ఇజ్రాయిల్‌లో మారణకాండకు పాల్పడిన హమాస్‌ను పాముకు పాలుకు పాలుపోసి పెంచినట్లు చేరదీసినది ఇజ్రాయిల్. పశ్చిమాసియాలో అరాఫత్ ప్రాబల్యం తగ్గించడానికి ఆయన నాయకత్వంలోని ఫతాకు వ్యతిరేకి అయిన హమాస్‌ను ఇజ్రాయిల్ పరోక్షంగా బలోపేతం చేసింది. క్రమేణా బలపడ్డ హమాస్ చివరికి ఇజ్రాయిల్‌నే కాటువేసింది. మరోవైపు నేడు గాజాలోని పాలస్తీనా వాసుల భవితవ్యం కూడా హమాస్ చేతుల్లోనే ఉంది. ఇజ్రాయిల్‌తో శాంతి చర్చలు జరపడం లేదా లొంగిపోవడం చేస్తేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోయిన గాజా ప్రజలు మళ్ళీ తమ స్వస్థలాలకు చేరుకొని ప్రశాంతంగా జీవించే అవకాశం ఉంటుంది.

ప్రస్తుత ప్రపంచ రాజకీయాలు 'కర్ర ఉన్న వాడిదే బర్రె' అనే రీతిలో ఉన్నాయి. ఐక్యరాజ్యసమితికి విలువ లేకుండా పోయింది. హమాస్ మూర్ఖత్వపు దాడితో గాజా ప్రజలు అల్లాడుతున్నారు. అమెరికా అండతో ఇజ్రాయిల్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది.

**యుద్ధానికి ముగింపు ఎలా? :**

ప్రస్తుత పరిస్థితులలో యుద్ధం దీర్ఘకాలం జరిగేలా కనిపిస్తోంది. గాజాలోని సొరంగాలలో దాగివున్న మిలిటెంట్లను పూర్తిగా తుడిచిపెట్టాలనే ఇజ్రాయిల్ ఆకాంక్ష నెరవేర్చుకోవటం కోసం భూతల యుద్ధం బాంబు దాడులు చేస్తే భారీగా సామాన్యజనం హతమవుతారు. ఇప్పటికే ఇజ్రాయిల్‌పై ప్రపంచం నలుమూలల నుండి దాడులు ఆపాలని ఒత్తిడి పెరుగుతోంది. సామాన్యులు నష్టపోకుండా యుద్ధం ముగించడం ఇజ్రాయిల్‌కు కత్తి మీదసామే. ఈ యుద్ధం మరింత కాలం కొనసాగితే ప్రపంచంపై ముఖ్యంగా చమురు దిగుమతులపై ప్రభావం పడుతుంది. రష్యా ఉక్రెన్ యుద్ధ ప్రభావం నుండి ఇప్పుడే కోలుకుంటున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మళ్ళీ పెను ప్రమాదంలో పడుతుంది.

ఇజ్రాయిల్, పాలస్తీనాలు శాంతి చర్చల ద్వారా తమ సరిహద్దులను గౌరవించుకుంటూ మసలినపుడే పశ్చిమాసియాలో శాంతి కుసుమం వికసిస్తుంది. ప్రపంచ దేశాలు అందుకు తగిన విధంగా ఇరుపక్షాలపై ఒత్తిడి తెచ్చి ఒప్పించాలి.



- డా॥ వి.సతీష్

## హమాస్

పాలస్తీనా ప్రజల ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా, పాలస్తీనా విప్లవ సమయంలో 1987లో హమాస్ ఏర్పడింది. దీన్నే ఇస్లామిక్ రెసిస్టెన్స్ మూవ్ మెంట్ అని కూడా పిలుస్తారు. ఈ సంస్థకు ప్రధానంగా ఇరాన్ షియా ముస్లింల నుంచి, షియా అధికార గణాల నుంచి అన్నిరకాలుగా మద్దతు లభించింది. ఈజిప్ట్ లో ఏర్పడిన అతివాద సంస్థ 'ముస్లిం బ్రదర్ హుడ్' కూడా హమాస్ ను గట్టిగా సపోర్ట్ చేసింది. పాలస్తీనాలో హమాస్ కు అన్ని వర్గాల నుంచి ప్రబలమైన మద్దతు లభిస్తోంది. గాజా స్ట్రిప్ లో 2007 నుంచి హమాస్ సంస్థనే అధికారంలో ఉంది. ఫతా వర్గంతో పోరులో విజయం సాధించిన అనంతరం గాజా స్ట్రిప్ పై హమాస్ పట్టు సాధించింది. 2006 లో పాలస్తీనా పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం గాజాపై హమాస్ పట్టు మరింత పెరిగింది.

హమాస్ లోని సాయుధ విభాగం పేరు ఇజ్ ఎల్ దీన్ అల్ ఖాసం బ్రిగేడ్స్ (Izz el-Deen al-Qassam Brigades). ఇజ్రాయెల్ పై దాడులకు ఈ సంస్థ ప్రణాళికలు రచిస్తుంది. అమలుచేస్తుంది. ప్రస్తుతం ఇజ్రాయెల్ పై రాకెట్ దాడులకు పాల్పడడమే కాకుండా, ఇజ్రాయెల్‌లోకి సాయుధ దళాలను, ఆత్మాహుతి దళాలను పంపించడనే ఆరోపణలను ఈ సాయుధ సంస్థ ఎదుర్కొంటోంది. హమాస్ ను ఉగ్రవాద సంస్థగా అమెరికా, ఇజ్రాయెల్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఈజిప్ట్, జపాన్ తదితర దేశాలు గుర్తించాయి.

## జెరూసలేంపై వివాదం

జెరూసలేం నగరం జుడాయిజం, ఇస్లాం, క్రిస్టియానిటీ మూడు మతాలకు చాలా ముఖ్యమైనది. అల్-అక్సా మసీదు జెరూసలేంలో ఉంది. ఇది ఇస్లాంలోని అత్యంత పవిత్రమైన మసీదులలో ఒకటి. ముస్లింలకు, మక్కా మదీనా తర్వాత జెరూసలేం మూడవ పవిత్ర నగరం. బైబిల్ రాజు డేవిడ్ స్థాపించిన పురాతన ఇజ్రాయెల్ రాజ్యానికి రాజధానిగా ఉన్నందున ఈ నగరం యూదులకు ముఖ్యమైనది. ఇక్కడ టెంపుల్ మౌంట్ యూదు మతానికి చెందిన వారు ప్రార్థన చేస్తారు. జెరూసలేంలోని క్రైస్తవులకు సంబంధించి చర్చ్ ఆఫ్ ది హోలీ స్పిరిట్ ఉంది. ఈ ప్రదేశం యేసు క్రీస్తు మరణం, శిలువ వేయడం, పునరుత్థానం కథకు ప్రధానమైనది. ఈ కారణంగానే ఈ నగరం మూడు మతాలకు కీలకంగా మారింది.

# ఇజ్రాయిల్, పాలస్తీనా సంక్షోభం-పూర్వాపరాలు



**ఆధునిక చరిత్ర**

- 1517 నుండి 1917 వరకు, ఒట్టోమన్ సామ్రాజ్యం ఇజ్రాయెల్ ప్రాంతంతో సహా పశ్చిమ ఆసియాలో చాలా వరకు పాలించింది.
- 19వ శతాబ్దంలో, ఇజ్రాయెల్,పాలస్తీనా ప్రాంతంలో దాదాపు 87% ముస్లింలు, 10% క్రైస్తవులు, 3% యూదులు ఉన్నారు జెరూసలేం నగరంలో, మూడు వర్గాల జనాభా దాదాపు సమానంగా ఉంది.
- 19వ శతాబ్దంలో, ఆస్ట్రో-హంగేరియన్ యూదు పాత్రికేయుడు, థియోడర్ హెర్జల్, యూదుల కోసం పాలస్తీనాలో యూదుల మాతృభూమి ఆలోచనను ప్రచారం చేశాడు. ఈ ఆలోచన జియోనిజం అని పిలువబడింది, ఇది యూరప్‌లోని యూదులలో చాలా మందిని ఆకర్షించింది. ఇక్కడ యూదులు వివక్ష మరియు హింసను కూడా ఎదుర్కోవటం వారిని ఆలోచింపచేసింది.
- 1917లో, బ్రిటీష్ ప్రభుత్వం మొదటి ప్రపంచ యుద్ధానికి యూదుల మద్దతును పొందాలనే ఆశతో బాల్ఫోర్ డిక్లరేషన్‌ను ప్రకటించింది, ఇది "పాలస్తీనాలో యూదు ప్రజలకు జాతీయ నివాసం" అని వాగ్దానం చేసింది.
- పాలస్తీనాలోని అరబ్బులు ఈ ప్రాంతంలో యూదుల మాతృభూమి అంటే పాలస్తీనియన్లను లొంగదీసుకోవడం అనే భయంతో ఈ ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకించారు.
- మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటిష్ వారు పాలస్తీనాలో ఒక కాలనీని స్థాపించారు, పాలస్తీనియన్లు తమను తాము పరిపాలించు కోవడానికి సిద్ధంగా ఉన్నంత వరకు వారు ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తారు. లీగ్ ఆఫ్ నేషన్స్ ఆదేశం ప్రకారం ఇది తప్పనిసరి పాలస్తీనా అని పిలువబడింది.
- అదే సమయంలో పాలస్తీనా నుండి శతాబ్దాలపాటు బహిష్కరించబడిన తరువాత తమ మాతృభూమిని సృష్టించాలనే ఆశతో యూరప్ నుండి యూదులు భారీ సంఖ్యలో పాలస్తీనాలోకి ప్రవేశించారు.
- 1936లో, పాలస్తీనా అరబ్బులు తమను తాము ఒక దేశంగా చూసుకోవడం వల్ల పాలస్తీనా అరబ్బులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటును యూదు మిలీషియాల సహాయంతో బ్రిటిష్ వారు అణచివేశారు.
- తిరుగుబాటు తరువాత, బ్రిటిష్ వారు పాలస్తీనాలోకి యూదుల వలసలను పరిమితం చేస్తూ ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. పదేళ్లలోగా పాలస్తీనాలో యూదు-అరబ్ ఉమ్మడి రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.
- రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో, యూరప్ నుండి తప్పించుకున్న చాలా మంది యూదులు యూదు సంస్థలచే చట్టవిరుద్ధంగా (వలసల పరిమితి కారణంగా) పాలస్తీనాకు తీసుకురాబడ్డారు. ఉద్రిక్తతలు పెరగటంతో బ్రిటిష్ వారు ఐక్యరాజ్య సమితికి సమస్యను అప్పగించారు .
- 1947లో, పాలస్తీనాను విభజించే ప్రాంతంలో ప్రత్యేక పాలస్తీనా మరియు యూదు రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని ఐక్యరాజ్య సమితి ఓటు వేసింది. ఈ ప్రణాళికను అరబ్బులు తిరస్కరించారు.
- మే 1948లో, డేవిడ్ బెన్ గురియన్ ప్రధానమంత్రిగా ఇజ్రాయెల్ స్వతంత్ర దేశంగా ప్రకటించబడింది.
- 1948లో, అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం ఐదు అరబ్ రాజ్యాలు, ఇరాక్, సిరియా, లెబనాన్, జోర్డాన్ మరియు ఈజిప్ట్ ఇజ్రాయెల్‌పై దాడి చేశాయి.
- 1949లో కాల్పుల విరమణ ప్రకటించబడింది ఒప్పందంలో భాగంగా, వెస్ట్ బ్యాంక్ జోర్డాన్‌కు ఇవ్వబడింది. గాజా స్ట్రిప్ ఈజిప్టులో భాగమైంది. ఇజ్రాయెల్, యుద్ధంలో గెలిచింది, అయితే, ఉన్న దానికంటే ఎక్కువ ప్రాంతం లభించింది. తూర్పు జెరూసలేం జోర్డాన్ ఆధీనంలో ఉంది. 700000 మంది పాలస్తీనియన్లు ఈ ప్రాంతం నుండి పారిపోయి పొరుగున ఉన్న అరబ్ దేశాలలో శరణార్థులుగా మారారు.
- 1956లో ఈజిప్టుకు చెందిన గమల్ అబ్దెల్ నాసర్ సూయజ్ కెనాల్‌ను జాతీయం చేయడంతో ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి. ఇది సూయజ్ సంక్షోభానికి దారితీసింది. ఇజ్రాయెల్ సినాయ్ ద్వీపకల్పంపై దాడి చేసి బ్రిటిష్, ఫ్రెంచ్ మద్దతుతో కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంది.
- 1967లో, ఆరు రోజుల యుద్ధం ప్రారంభమైంది, దీనిలో ఇజ్రాయెల్ గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్, గోలన్ హైట్స్ మరియు సినాయ్ ద్వీపకల్పంపై నియంత్రణ సాధించింది. ఇజ్రాయెల్ తూర్పు జెరూసలేంను కూడా స్వాధీనం చేసుకుంది.
- 1973లో సిరియా, ఈజిప్ట్ ఇజ్రాయెల్‌పై వైమానిక దాడులు ప్రారంభించినప్పుడు యోమ్ కిప్పూర్ యుద్ధం ప్రారంభమైంది. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా రెండు వారాల తర్వాత పోరాటం ఆగిపోయింది.
- మొదటి లెబనాన్ యుద్ధం 6 జూన్ 1982 నుండి 5 జూన్ 1985 వరకు జరిగింది. 1982లో, ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడి చేసి పాలస్తీనియన్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (PLO) ను ప్రాబల్యాన్ని అంతమొందించింది.
- సాయుధ పోరాటం ద్వారా "పాలస్తీనా విముక్తి" కోసం పోరాడేందుకు 1964లో PLO ఏర్పడింది.
- 1987లో గాజా మరియు వెస్ట్ బ్యాంక్‌పై ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీనియన్ల తిరుగుబాటు జరిగింది. వందలాది మంది ప్రజలు చంపబడ్డారు దీనిని మొదటి పాలస్తీనియన్ ఇంతిఫాదా అని పిలుస్తారు (అరబిక్ పదం అంటే 'వణుకుతున్నది').
- 1993లో సంతకం చేసిన ఓస్లో శాంతి ఒప్పందాలు మరియు 1995లో అప్పటి ఇజ్రాయెల్ ప్రధాని ఇట్జాక్ రాబిన్ , PLO నాయకుడు యాసర్ అరాఫత్ మధ్య జరిగిన రెండవ ఒప్పందంతో ఇంతిఫాదా ముగిసింది .
- దీని తరువాత, పాలస్తీనా అథారిటీ ఏర్పడింది మరియు ఇజ్రాయెల్‌లోని కొన్ని భూభాగాలపై నియంత్రణ సాధించింది.
- ఇజ్రాయెల్ సైన్యం 1997లో వెస్ట్ బ్యాంక్‌లోని కొన్ని ప్రాంతాల నుండి వైదొలిగింది. అయితే, ఒప్పందాలు ఈ ప్రాంతంలో శాశ్వత శాంతిని తీసుకురాలేక పోయాయి ఫలితంగా రెండవ పాలస్తీనా ఇంతిఫాదా 2000లో ప్రారంభించబడింది.
- ఇజ్రాయెల్ రాజకీయవేత్త ఏరియల్ షారోన్ జెరూసలేంలోని అల్ అక్సా మసీదును సందర్శించడం హింసకు కారణమైంది. విస్తృతమైన అల్లర్లు మరియు హింస సంవత్సరాల పాటు కొనసాగింది.
- 2006లో పాలస్తీనాలో జరిగిన ఎన్నికల్లో సున్నీ ఇస్లామిస్ట్ మిలిటెంట్ గ్రూప్ హమాస్ విజయం సాధించింది. హమాస్ పూర్తి పేరు 'హర్కత్ అల్ ముఖావమా అల్-ఇస్లామియా'హమాస్ స్థాపన యొక్క ఉద్దేశ్యం నేటి ఇజ్రాయెల్‌తో సహా ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న పాలస్తీనాను విముక్తి చేయడం.
- ఇటీవల ఇజ్రాయెల్ పై హమాస్ చేసిన మెరుపు దాడుల్లో 1500 మంది మరణించారు. ప్రతిగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు చేస్తోంది.

APPSC, TSPSC UPSC(Civils) Exams Special

# INDIAN SOCIETY

## Ethnicity

This had generated tremendous frustration among them. This harsh reality had provided the ground for effective propaganda which had facilitated the growth of an internal solidarity and outgroup antagonism. There was an antipathy among them towards the non-tribals or Dikus. Interestingly, the definition of Dikus has changed with changing context. Originally Dikus were Zamindars and their non-tribal employees. Later non-tribals of upper castes background were identified as such. At present, the people from North Bihar are branded as Dikus.

The Indian State's Response

The Indian constitution, has recognised the ethnic diversities and ensured that these diversities may not be obliterated. At the same time, the constitution has also felt that ethnicity should not stand in the way of political, social, economic and cultural progress of people in the country. Provisions such as universal adult franchise granted to the people irrespective of their caste, race, language etc. granted to the people secular participation in various social and economic activities. The state has also turned to be reformist and has intervened to promote the lot of weaker sections and minorities.

Let us have look at some of the government policies to have an idea of the nature of ethnic demands and the State's response. "The most important of such demands came from religion and linguistic groups the resultant fear of dismemberment of the nation, appears to have made such demands totally unacceptable to the government. Whereas, demand for linguistic reorganisation of the State have been considered despite initial reluctance. Further, a policy of accommodation is clearly visible on the official, language issue.

Brass (1978) lists down four rules which regulate the attitude of government towards ethnic demands. They are:

- All demands short of secession will be allowed full expression, but sessionist demand will be supressed, if necessary, by armed forces.
- Regional demands based on language and culture will be accommodated but those demands based on religious differences will not be accepted.
- An ethnic demand will be accepted only when it achieves broad popular support in the region.
- the views of other groups involved in the dispute is essential for problem solving.

One often hears a great deal about ethnicity and ethnic movement without really knowing what these mean. In our unit on ethnicity we have attempted to bring across to you the meaning of ethnicity. We have also mentioned about various perspectives on ethnicity and we hope that you would realise that ethnicity can be looked from various angles. The problem of ethnicity cannot be seen only as an identity problem but a problem of deprivation and lop-sided development. By presenting the case of the Jharkhand movement, we have drawn attention to the underlying basic problem of deprivation and exploitation covered in any ethnic movement.

It can be said in the end that ethnic movements are basically movements demanding for a larger share of the fruits of development and for this they adopt various strategies of mobilisation. The ethnic identity having a strong emotive appeal mobilises people into strong cohesive groups which then go on to make their demands felt whether real or imaginary.



Pradeep Kumar
Tenali.

# APPSC, Police, DSC & Other Competitive Exams

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకాలు

**వైఎస్ఆర్ లా నేస్తం**

**సంక్షిప్త లక్ష్యం:** జూనియర్ లాయర్లకు స్టైఫండ్‌గా నెలకు రూ. 5,000 ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం డిసెంబర్ 2019లో వైఎస్ఆర్ లా నేస్తమ్‌ను ప్రారంభించింది.

**పౌరులకు ప్రయోజనాలు :** జూనియర్ అడ్వకేట్లు, లాయర్లందరికీ మొదటి మూడు సంవత్సరాల ప్రాక్టీస్ సమయంలో స్టైఫండ్‌గా నెలకు రూ. 5,000. అందిస్తారు

**అర్హత :** అభ్యర్థులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ పౌరులై ఉండాలి

❍ దరఖాస్తుదారు న్యాయశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి.
❍ G.O జారీ చేసిన తేదీ నాటికి జూనియర్ న్యాయవాది ముప్పై ఐదు (35) సంవత్సరాలు మించకూడదు.
❍ న్యాయవాదుల చట్టం, 1961లోని సెక్షన్ 17 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ నిర్వహించే న్యాయవాదుల రోల్స్‌లో దరఖాస్తుదారు పేరు నమోదు చేయబడుతుంది. 2016 సంవత్సరంలో ఉత్తీర్ణులైన తాజా లా గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు మరియు ఆ తర్వాత మాత్రమే అర్హులు.
❍ మొదటి మూడు సంవత్సరాల ప్రాక్టీస్ వ్యవధి న్యాయవాదుల 1961 చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం జారీ చేయబడిన ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికేట్ తేదీ నుండి లెక్కించబడుతుంది.
❍ G.O జారీ చేసిన తేదీ నాటికి ప్రాక్టీస్ ప్రారంభించి, ప్రాక్టీస్‌లో మొదటి మూడు (3) సంవత్సరాలు దాటని జూనియర్ న్యాయవాదులు మిగిలిన కాలానికి స్టైఫండ్‌కు అర్హులు.
❍ తన పేరు మీద నాలుగు చక్రాల వాహనం కలిగి ఉన్న దరఖాస్తుదారు అర్హులు కాదు.

**వైఎస్ఆర్ మత్స్యకార నేస్తం**

**సంక్షిప్త లక్ష్యం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తుంది.

**మత్స్యకారులకు ప్రయోజనాలు**

❍ ఆర్థిక సహాయంగా "నో ఫిషింగ్" వ్యవధిలో మెకనైజ్డ్, మోటరైజ్డ్, మోటరైజ్డ్ ఫిషింగ్ నెట్‌లు, వేట తెప్పలను నిర్వహిస్తున్న మత్స్యకారులకు రూ. 10,000. అందిస్తుంది
❍ డీజిల్ సబ్సిడీపై ఫిషింగ్ బోట్‌లకు లీటరుకు 9 రూపాయలు. గుర్తించబడిన ఇంధన నింపే స్టేషన్లలో కూడా అదే అందించబడుతుంది.
❍ మెరుగైన ఎక్స్‌గ్రేషియా మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు మరియు వేట తెప్పలను ఉపయోగించే మరణించిన మత్స్యకారుల (వృత్తిలో ఉన్నప్పుడు) కుటుంబాలకు రూ. 10 లక్షలు అందించబడుతుంది.
❍18 నుండి 60 సంవత్సరాల వయస్సు గల మత్స్యకారులందరూ ఈ ప్రయోజనాన్ని పొందవచ్చు.

**అర్హత**

❍ APలో చట్టబద్ధమైన నివాసి అయి ఉండాలి
❍ ఫిషింగ్ ప్రధాన వృత్తిగా ఉండాలి
❍ మత్స్యకార సంఘం సభ్యులు
❍ సొంత ఫిషింగ్ బోట్
❍ బ్యాంక్ ఖాతాకు యాక్సెస్

**నవోదయం పథకం**


**సంక్షిప్త లక్ష్యం :** వైఎస్ఆర్ నవోదయం లక్ష్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల వారి బ్యాంకు రుణాలను పునర్నిర్మించడం ద్వారా ఆర్థిక ఉపశమనం అందించడం ద్వారా వారి అవసరాలను పూర్తి చేయడం.

**పౌరులకు ప్రయోజనాలు**

❍ 31-03-2020 వరకు అన్ని అర్హత కలిగిన MSME యూనిట్లు ఒకేసారి ఖాతాల పునర్నిర్మాణం కోసం కవర్ చేయబడేలా MSMEల కోసం ఒక కొత్త పర్యావరణ వ్యవస్థను సృష్టించే ప్రోగ్రామ్ డా. Y.S.R నవోదయం కింద MSME రుణాల పథకం యొక్క వన్ టైమ్ రీస్ట్రక్చరింగ్
❍ OTR కింద బ్యాంకులు పునర్నిర్మించిన కేసుల కోసం, టెక్నో ఎకనామిక్ వయబిలిటీ నివేదికను తయారు చేయడం కోసం ఆడిటర్ ఫీజులో 50% (ఒక్కో ఖాతాకు రూ. 2,00,000/- (రెండు లక్షలు) మించకూడదు) రీయింబర్స్ చేయడం.

**అర్హత**

❍ రాష్ట్రంలోని శాశ్వత నివాసితులు మాత్రమే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.
❍ ఈ పథకం ప్రయోజనాలను పొందేందుకు బార్బర్‌లు, టైలర్లు, నేత కార్మికులు కూడా MSME కార్మికులుగా కవర్ చేయబడతారు.
❍ దరఖాస్తుదారులు తప్పనిసరిగా దారిద్ర్య రేఖకు దిగువన (BPL) వర్గానికి చెందినవారై ఉండాలి.
❍ దరఖాస్తుదారు యాక్టివ్ బ్యాంక్ ఖాతాను కలిగి ఉండాలి.
❍ గరిష్టంగా రూ. 25 కోట్ల వరకు రుణం తీసుకున్న MSME లకు YSR నవోదయం పథకం వర్తిస్తుంది.




**వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం**

**సంక్షిప్త లక్ష్యం :** చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి చేనేత పనులను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం.

**పౌరులకు ప్రయోజనాలు :** ఈ పథకం కింద ప్రతి ఏటా సొంతంగా మగ్గాలు ఉన్న నేత కార్మికుల బ్యాంకు ఖాతాల్లో రూ.24 వేలు నేరుగా జమ చేస్తారు. ప్రతి లబ్ధిదారుడు వచ్చే ఐదేళ్లలో మొత్తం రూ.1.2 లక్షల సాయం అందుకుంటారు.

**అర్హత**

❍ ఈ పథకం కింద, దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారై ఉండాలి.
❍ అభ్యర్థి వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకానికి దరఖాస్తు చేయాలనుకుంటే, అతను/ఆమె వృత్తిరీత్యా చేనేత కార్మికుడై ఉండాలి.
❍ ఈ పథకం ప్రకారం, దరఖాస్తుదారు హ్యాండ్లూమ్ అసోసియేషన్‌తో అనుబంధం కలిగి ఉండాలి మరియు నమోదు చేసుకోవాలి.
❍ ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే వ్యక్తి దారిద్ర్యరేఖకు దిగువన ఉండాలి.
❍ ఒక నేత కుటుంబానికి చెందిన మగ్గాల సంఖ్యతో సంబంధం లేకుండా వారికి ఒక ప్రయోజనం.

**వైఎస్ఆర్ పెన్షన్ కానుక**

**సంక్షిప్త లక్ష్యం :** సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారు ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వికలాంగులు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి వారి కష్టాలను తీర్చడానికి సంక్షేమ చర్యలో భాగంగా ప్రభుత్వం వైఎస్ఆర్ పెన్షన్ కానుకను ప్రకటించింది.

**పౌరులకు ప్రయోజనాలు**

❍ కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, ART (PLHIV) వ్యక్తులకు రూ. 2250/- నెలవారీ పెన్షన్ అందించబడుతుంది. సాంప్రదాయ చెప్పులు కుట్టేవారు వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లు మరియు డప్పు కళాకారులు నెలవారీ పెన్షన్ రూ. 3,000/- అందుకుంటారు.
❍ ప్రభుత్వ మరియు నెట్‌వర్క్ ఆసుపత్రులలో డయాలసిస్ చేయించుకుంటున్న క్రానిక్ కిడ్నీ డిసీజ్‌తో బాధపడుతున్న వ్యక్తులు నెలకు రూ. 10,000/- అందుకుంటారు.

**అర్హత**

❍ ప్రతిపాదిత లబ్ధిదారుడు తెల్ల రేషన్ కార్డును కలిగి ఉన్న BPL కుటుంబం నుండి ఉండాలి.
❍ అతను/ఆమె జిల్లాలో స్థానిక నివాసి అయి ఉండాలి.
❍ అతను/ఆమె ఏ ఇతర పెన్షన్ పథకం కింద కవర్ చేయబడరు.
❍ వృద్ధులు, (మగ లేదా ఆడ), 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు మరియు పేదవారు.

**వైఎస్ఆర్ రైతు భరోసా**

**సంక్షిప్త లక్ష్యం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తొమ్మిది నవరత్న సంక్షేమ పథకాలలో వైఎస్ఆర్ రైతు భరోసా ఒకటి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కౌలు రైతులతో సహా రైతు కుటుంబాలకు (ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 13,500/- చొప్పున రైతులకు ఆర్థిక సహాయం అందించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 15, 2019 నుండి "వైఎస్ఆర్ రైతు భరోసా" అమలు చేస్తోంది. అధిక పంట ఉత్పాదకత కోసం నాణ్యమైన ఇన్‌పుట్‌లు మరియు సేవలను సకాలంలో సోర్సింగ్ చేయడానికి వీలుగా పంట సీజన్‌లో పెట్టుబడిని చేరుకోవడం.

**పౌరులకు ప్రయోజనాలు**

❍ భూమిని కలిగి ఉన్న రైతు కుటుంబాలకు భూమి హోల్డింగ్‌ల పరిమాణంతో సంబంధం లేకుండా సమిష్టిగా సాగు చేయదగిన భూమిని కలిగి ఉంటే, పిఎం-కిసాన్ కింద భారత ప్రభుత్వం నుండి రూ. 6,000/-తో సహా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ. 13,500/- లబ్ధిని మూడు విడతలుగా అందించబడుతుంది. .
❍ రాష్ట్రంలోని SC, ST, BC మైనారిటీ వర్గాలకు చెందిన భూమిలేని కౌలు రైతులు ROFR సాగుదారులకు సంవత్సరానికి 13,500/-, ఆర్థిక సహాయం అందించబడుతుంది.

**అర్హత** -సాగు భూమిని కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతులు ఈ పథకం కింద అర్హులు

❍ పీఎం-కిసాన్ పథకం కింద నమోదు చేసుకున్న రైతులు కూడా ఈ పథకంలో భాగం అవుతారు
❍ ప్రభుత్వం ప్రకారం, దేవాదాయశాఖ/దేవాలయాలు/ ఇనాం భూముల్లో సాగుచేసే వారు కూడా అర్హులే.
❍ "YSR రైతు భరోసా" కింద ప్రయోజనం కోసం (మాజీ)ప్రస్తుత మంత్రులు, MPలు, MLAలు & MLCలుగా నియోజకవర్గ పదవిని కలిగి ఉన్న రైతులు మరియు వారి కుటుంబ సభ్యులు మినహాయించబడ్డారు మరియు ఇతర ప్రజాప్రతినిధులందరూ ఈ పథకం కింద అర్హులు.
❍ ఒక రైతు యొక్క పెళ్లికాని పిల్లలు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లేదా ఆదాయపు పన్ను మదింపుదారు అయితే, అతను లేదా ఆమె ఏ మినహాయింపు కేటగిరీ కిందకు రానట్లయితే, ఆ రైతు ఈ పథకం కింద అనర్హుడవు.

**వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ**

**సంక్షిప్త లక్ష్యం :** వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ గిరిజన మండలాల్లో పౌష్టికాహారాన్ని సరఫరా చేయడానికి ఉద్దేశించబడింది.

**కవరేజ్ పరిధి :** 77 షెడ్యూల్డ్ మరియు ట్రైబల్ సబ్ ప్లాన్ మండలాలు రాష్ట్రంలోని సీతంపేట, పార్వతీపురం, పాడేరు, రంపచోడవరం, చింతూరు, కె.ఆర్.పురం మరియు శ్రీశైలం మరియు 8 జిల్లాల్లోని 7 సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ITDA)లో విస్తరించి ఉన్నాయి.

**పౌరులకు ప్రయోజనాలు**

❍ పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు వారి ఆరోగ్య ప్రొఫైల్‌తో సంబంధం లేకుండా పౌష్టికాహారం సరఫరా చేయబడుతుంది.
❍ పిల్లలలో తక్కువ బరువు సమస్యను పరిష్కరిస్తుంది.

**వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం**

**సంక్షిప్త లక్ష్యం:** స్వయం సహాయక బృందాల్లోని మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు అందించాలనేది ఈ పథకం ఉద్దేశం. పేద SHG మహిళలపై వడ్డీ భారాన్ని తగ్గించడానికి, YSR సున్నా వడ్డీ కింద 11/04/2019 నాటికి బకాయి ఉన్న SHG బ్యాంక్ లోన్ మొత్తంపై 2019-20కి వడ్డీ భాగాన్ని చెల్లించాలని ప్రతిపాదించబడింది.

**పౌరులకు ప్రయోజనాలు**

❍ నిరుపేద స్వయం సహాయక గ్రూపు మహిళలకు జీరో వడ్డీ. ఈ పథకం జీవనోపాధి అవకాశాలను పెంపొందించ దానికి మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రోత్సహించడానికి సహాయపడుతుంది.
❍ ఈ పథకం సామాజిక భద్రతతో పాటు SHG మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది.
❍ రూ. 5.00 లక్షల వరకు బ్యాంకు రుణం ఖాతాలు ఉన్న గ్రామీణ మరియు పట్టణ ప్రాంత SHG మహిళలందరూ YSR సున్నా వడ్డీ పథకం పొందుతారు.
❍ SERP మరియు MEPMA డేటా బేస్ ప్రకారం 31/03/2019 నాటికి NPAగా ప్రకటించబడిన SHG రుణ ఖాతాలు సున్నా వడ్డీ పథకం పొందవు.

**అర్హత**

❍ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శాశ్వత నివాసి మాత్రమే పథకం ప్రయోజనాలను పొందగలరు.
❍దరఖాస్తుదారు తప్పనిసరిగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మెంబర్ అయి ఉండాలి.
❍దరఖాస్తుదారు తప్పనిసరిగా దిగువ దారిద్ర్య రేఖకు చెందినవారై ఉండాలి
❍రూ. 5.00 లక్షల వరకు ఉన్న బ్యాంకు రుణ ఖాతాలు ఉన్న SHG మహిళలు (గ్రామీణ మరియు పట్టణ ) అర్హులు.



యన్.జగదీష్
ఫ్యాకల్టీ, తిరుపతి

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# జైన, బౌద్ధమతాలు

(గత వారం తరువాయి....)

**బౌద్ధమత గ్రంథాలు :**

వీటిని త్రిపీఠకాలు అంటారు.

1. సుత్త – బుద్ధుని ముఖ్య బోధనలు – ఆనందుడు రచించాడు.
2. వినయ – బౌద్ధ మతస్థులు అనుసరించాల్సినవి – ఉపాలి రచించాడు
3. అభిదమ్మ – పై 2 పీఠకాల వివరణ – వసుబంధు రచించాడు.

* అన్నింటికంటే పెద్ద గ్రంథం సుత్త
* బౌద్ధ మతస్థుల భాష 'పాళి'
* బౌద్ధ మతాన్ని ఆచరించే వాళ్ళు 2 రకాలు.
  1. **ఉపాసికులు** : బౌద్ధమతాన్ని ఆచరిస్తున్న గృహస్థులు.
  2. **భిక్షువులు** : బౌద్ధ మతాన్ని స్వీకరించిన సన్యాసులు.
* బౌద్ధమత స్థూపాలు 3 రకాలు
  1. **ధాతు గర్భ స్థూపాలు** : బుద్ధుని/బౌద్ధ సన్యాసుల అస్థికలపై నిర్మించేవి.
  2. **పారిభోదక స్థూపాలు** : పవిత్ర గ్రంథాలపై నిర్మించేవి.
  3. **ఉద్దేశక స్థూపాలు** : ఏది లేకుండా నిర్మించేవి.
* **చైత్యాలు** : బౌద్ధ సన్యాసుల ప్రార్థనా మందిరాలు.
* **ఆరామాలు / విహారాలు** : బౌద్ధుల నివాస గృహాలు (విశ్రాంతి గృహాలు)

**బుద్ధుని జన్మలు**

* పురాణ/పౌరాణిక గాథల ప్రకారం బుద్ధునికి అనేక జన్మలున్నాయి.
* బుద్ధుని జన్మలని భోదిసత్వాలు అంటారు.
  1. అవలోకేశ్వర / పద్మపాణిని – చేతిలో ఎప్పుడూ పద్మం కలవాడు.
  2. వజ్రపాణి – పిడుగుని ధరిస్తాడు.
  3. పద్మసాంభవ
  4. రత్న సాంభవ
  5. మంజుశ్రీ – అమరావతిలో జన్మించాడు (ఖడ్గం, పుస్తకం)
  6. అమితాబ–(సంభోగ కాయ (శరీరం))
  7. మైత్రేయ – రాబోయే కాలంలో జన్మిస్తాడు.
* మొదటి బౌద్ధ సంగీతి అజాత శత్రువు తన తండ్రిని చంపినందుకు గాను పశ్చాత్తాపం బుద్ధుని కోరితే, బుద్ధుని ఆదేశాల మేరకు ఏర్పాటు చేశాడు.
* 2వ సంగీతి పశ్చిమ, తూర్పుదేశాల మధ్య తలెత్తిన వివాదాల పరిష్కరణ కోసం బుద్ధుని 100సం. ల వర్ధంతికి గాను ఏర్పాటు చేశారు.
* 3వ సంగీతి బౌద్ధ మత ప్రచారకులని విదేశాలకి పంపించుటకు ఏర్పాటు చేశారు.
  1. అశోకుని కుమార్తె సంఘమిత్ర, కుమారుడు మహేంద్ర శ్రీలంకలో బౌద్ధ మతాన్ని ప్రచారం/ప్రవేశం కొరకు చేశారు.
  2. పాళీ గ్రంథాలు భారత్‌లో లభ్యం కాలేదు. శ్రీలంకలో దొరికాయి.
* శ్రీలంక రాజు వట్టగాయని అభయ ఒక సంగీతిని జరిపి పాళీ గ్రంథాలకి సంకలనం చేయించాడు.
* శ్రీలంక బౌద్ధ గ్రంథాలు దీపవంశ, మహావంశ, చుళ వంశం మొ॥వి.
* 4వ సంగీతి నుండి బౌద్ధ మతస్థులు సంస్కృతంని స్వీకరించారు.
* 18 శాఖలని కలిపి 2 శాఖలుగా చేశారు. హీనయానం, మహాయానం.

**బౌద్ధమతాన్ని ఆదరించిన/అభివృద్ధి చేసిన రాజులు**

1. కోసలరాజు ప్రసేనజిత్తు, భార్య మల్లిక (బౌద్ధ మత అభివృద్ధి కోసలలో జరిగింది)
2. మగధరాజు బింబిసారుడు, భార్య ఖేమ, కుమారుడు అజాతశత్రువు.
   బింబిసారుడు వెదురువనంను దానంగా ఇచ్చాడు.
3. వైశాలిలో బౌద్ధం స్వీకరించిన నర్తకి ఆమ్రపాలి. మామిడితోటని దానంగా ఇచ్చింది.
4. శ్రావస్థిలో అనాథ పిండకుడు అనే అతి సంపన్నుడు బౌద్ధం స్వీకరించి కేతవనం దానంగా ఇచ్చాడు.
5. అంగులీమాలుడు అనే బందిపోటు బుద్ధుని వలన మారి బౌద్ధం స్వీకరించాడు.
6. బుద్ధుని సోదరులు నందుడు, దేవదత్తుడు బౌద్ధమతం స్వీకరించారు.
7. శ్రావస్థిలో 'విశాఖ' అనే సంపన్నురాలు ప్రచ్ఛారామం అనే సంఘం నిర్మించి ఇచ్చింది.
8. అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించి విశ్వవ్యాప్తం చేసాడు.
9. ఇండోగ్రీకు రాజు మినాండర్, నాగసేనుడనే బౌద్ధ భిక్షువు ద్వారా బౌద్ధం స్వీకరించి అభివృద్ధి చేసాడని మిళ్విందపన్హ గ్రంథం తెలుపుతున్నది.
10. క్రీ.శ. 1వ శతాబ్దంలో కనిష్కుడు బౌద్ధమతాన్ని అభివృద్ధి చేశాడు.

* బౌద్ధమత చివరి మరియు గొప్ప పోషకుడు హర్షవర్ధనుడు (పుష్యభూతివంశం)


**చీలికలు**

బౌద్ధ మతము

- ధీరవాదులు (స్థరవాదులు) (మహాకాచ్ఛయన హీనవాదులు
- వజ్రయానం – వామాచారమ్, దక్షిణాచారమ్
- మహాసంఘీకులు – మహాయానులు: 1. మాధ్యమిక వాదం 2. యోగాచారం

* 2వ సంగీతి తర్వాత ధీరవాదులు కౌశాంబి, అవంతీలలో, మహాసంఘీకులు వైశాలి, పాటలీ పుత్రాలలో
* ధీరవాదులని ఆచార్యవాదులు/ పశ్చిమ భిక్షువులు అని, మహాసాంఘీకులని వజ్జిపుత్తకులు/ పూర్వ భిక్షువులని పిలుస్తారు.
* ఎ.డి. 1వ శతాబ్దం తర్వాత ధీరవాదులు హీనయానులుగా, మహాసాంఘీకులు మహాయానులుగా ధీరవాదులు 3వ సంగీతిలో ప్రముఖ పాత్ర పోషించారు.

| | హీనయానం | మహాయానం | వజ్రయానం |
|---|---|---|---|
| 1. | బుద్ధుడు గురువు | దేవుడు | తాంత్రికశాఖ |
| 2. | బుద్ధునిపాదాలు, బోధివృక్షం | బుద్ధునిపూజిస్తారు | బోధిసత్వలని, వారి భార్యలు తారలని |
| 3. | పాళీభాష | సంస్కృత భాష | --- |
| 4. | భిక్షువు కైవల్యానికి | అందరి కైవల్యానికి | మంత్రాల ద్వారా శక్తులు |
| 5. | ఒక జన్మలో సిద్ధి | అనేక జన్మలు | --- |
| 6. | ఏదీశాశ్వతం కాదు | శూన్యవాదం | --- |
| 7. | త్రిపీఠకాలు | 1. మిళ్విందవన్హ 2. దీపవంశ 3. చాలా పవిత్రగ్రంథాలు | ఓం మణిపద్మేహం |
| 8. | బర్మా, సిలోన్, థాయ్‌లాండ్ | జపాన్,కొరియా, కంబోడియా | భూటాన్, టిబెట్, మంగోలియా, |

* మహాయానం ప్రకారం బుద్ధునికి 3 శరీరాలుంటాయి.
  1. ధర్మకాయ ,2. సంభోగకాయ
  3. నిర్మాణ కాయ – బుద్ధుడు
* హీనయానం – బుద్ధఘోష
* శూన్యవాదం (మాధ్యమిక వాదం)ని రచించింది. ఆచార్య నాగార్జునుడు
* శాతవాహన రాజైన యజ్ఞశ్రీ సమకాలికుడు, ఆచార్యుడు
* మహాయాన బౌద్ధ భిక్షువులలో గొప్పవాడు ఆచార్య నాగార్జునుడు. బిరుదు ఇండియన్ ఐన్‌స్టీన్
  భవవివేక, బుద్ధపాలిత
* రచనలు : సుహృల్లేఖ, ప్రజ్ఞా పారమిత, ద్వాదశ నిఖయ, మాధ్యమిక కారిక మొదలైనవి.
* యోగాచారం రచించినది మైత్రేయ నాథుడు. ఇతని శిష్యుడు అసంగుడు.
* రచించిన గ్రంథం సూత్రలంకార పవిత్ర గ్రంథం.
* యోగచారాన్ని ఆచరించిన వారు దిజ్నాగుడు, ధర్మకార్తి, వసుబంధు మొ॥వారు.

**బౌద్ధమత పతనం :**

* రాజుల ఆదరణ తగ్గటం
* గుప్తులు, రాజపుత్రులు మొ॥ వారు హిందూ మతాలని అవలంబించడం
* భక్తికి పెద్దపీట వేయడం
* బౌద్ధంలో పెరిగిన అవినీతి, ప్రజలలో అయిష్టత.
* ముస్లిం దండయాత్రల వల్ల బౌద్ధ కేంద్రాలు, విద్యాలయాలు నాశనం
* 13,14వ శతాబ్దాల నాటికి బౌద్ధమతం ప్రాముఖ్యత కోల్పోయింది.

**బౌద్ధ సంగీతులు**

| క్ర.సంఖ్య | స్థలం | సం. | అధ్యక్షులు | రాజు | ఫలితం |
|---|---|---|---|---|---|
| 1. | రాజగృహం | 483బిసి | మహాకాశ్యపుడు | అజాతశత్రువు | వినయ,సుత్త, పీఠికలు రచించారు. |
| 2. | వైశాలీ | 383 బిసి | సభాకామి | కాలా అశోకుడు | మహాసాంఘికలు (మహాకాశ్యప) దీరవాదులు(మహాకాచ్ఛాయన)గా చీలిక |
| 3. | పాటలీపుత్రం | 250బిసి | మొగలిపుత్రతిస్య | అశోకుడు | అభిదమ్మ పీఠిక సంకలనం/రచన |
| 4. | కుందలవనం (కాశ్మీర్) | 78 ఎడి | వసుమిత్రుడు అశ్వఘోషుడు(ఉపాధ్యక్షుడు) | కనిష్కుడు | హీనయానం, మహాయానంగా చీలిక |

**గత ప్రశ్నా పత్రాలలో ప్రశ్నలు**

**1. మహావీరుని బోధనలను అనుసరించే వారిని మొదట ఏ పేరుతో పిలువబడినారు?**

1. జైనులు　2. అర్హత్‌లు
3. నిగ్రంధులు　4. కేవలన్‌లు

**2. బౌద్ధ బిక్కినిలకు (సన్యాసినులకు) సంబంధించి ఏ ప్రవచనం సరి అయినది కాదు**

1. గర్భవతిస్త్రీ బౌద్ధ సంఘం ప్రవేశానికి అనర్హురాలు.
2. బౌద్ధ సంఘంలో ప్రవేశానికి తల్లిదండ్రుల అనుమతి గాని, పెళ్ళి అయిన స్త్రీకి భర్త అనుమతి గాని తప్పనిసరిగా ఉండాలి.
3. పసిపిల్లలుకలస్త్రీకి బౌద్ధ సంఘంలో ప్రవేశం లేదు.
4. స్త్రీకి 16 సంవత్సరాలు వచ్చిన తర్వాత ఎవరి అనుమతి లేకుండానే బౌద్ధ సంఘంలో ప్రవేశానికి అర్హురాలు.

**3. ఈ క్రింది వానిని జతపరుచుము**

| జాబితా–1 | జాబితా–2 |
|---|---|
| ఎ. వినయపీఠికం | 1. బుద్ధుని జన్మ వృత్తాంతమునకు సంబంధించిన కథలు |
| బి. సుత్తపీఠకం | 2. బౌద్ధ భిక్షువులు & సన్యాసినులు అవలంభించవలసిన మార్గదర్శక సూత్రములు |
| సి. అభిదమ్మ పీఠకం | 3. బుద్ధుని యొక్క ప్రవచనములు మరియు బోధనలు |
| డి. జాతక కథలు | 4. తాత్విక చింతనకు సంబంధించిన ఉపదేశములు |

1. ఎ–1, బి–2, సి–3, డి–4
2. ఎ–2, బి–4, సి–3, డి–1
3. ఎ–3, బి–2, సి–4, డి–1
4. ఎ–2, బి–4, సి–1, డి–3

**4. ఈ క్రింది వానిలో ఏది అశోకుని ధమ్మకు సంబంధించిన లక్షణం కాదు?**

1. జంతువుల బలిపై నిషేధం
2. పనివారిపట్ల యజమానులు, ఖైదీల పట్ల ప్రభుత్వ అధికారులు కాఠిన్యం చూపెట్టరాదు
3. ప్రజలంతా పూర్తిగా అహింసను పాటించాలి.
4. యుద్ధభేరి స్థానంలో శాంతి భేరీలను మ్రోగించుట

**5. క్రింది వ్యాఖ్యానములలో ఏది సరైంది కాదు?**

1. మానవుల బాధలకు కారణం దాని నివారణ అను విషయంపై తన మొట్టమొదటి సందేశాన్ని బుద్ధుడు తన ఐదుగురు పూర్వ సహచరులకు బనారస్ సమీపంలోని జింకల పార్కులో వినిపించెను.
2. బుద్ధుని యొక్క సూత్రముల అంతిమ ఉద్దేశం 'నిబ్బన'ను సాధించడం అనగా జనన మరణాలు అనే చక్రం నుండి విముక్తి పొందడం.
3. బౌద్ధమత భిక్షువులు ఈ క్రింది వాటిని పూర్తిగా తృజించవలయును. అవి ఏమనగా దొంగతనము, శృంగారములో పాల్గొనడం, అబద్ధం చెప్పడం, మత్తుపదార్థాలు వాడడం, మత్తు పదార్థాలు వాడడం, మధ్యాహ్నం తర్వాత భోజనం చేయడం, సుగంధపూరితమైన వస్తువులు వాడడం, ఆహ్లాదానికై జరిపే కార్యకలాపములకు దూరంగా ఉండడం మరియు ఆభరణములు ధరించడం.
4. బౌద్ధమత గ్రంథములు స్త్రీల విషయంలో విప్లవాత్మకమైన భావములను కల్గి ఉన్నాయి. తమ యొక్క భవిష్యత్తును, వ్యక్తిత్వమును నిర్ణయించుకునే అధికారము స్త్రీలకే అవి కట్టబెట్టినాయి.

6. ఈ క్రింది వానిలోని ఏ గ్రంథం శృతి వాఙ్మయంలో భాగం కాదు?

1. బ్రాహ్మణులు　2. వేదాంగములు
3. అరణ్యకాలు
4. ఉపనిషత్తులు

**జవాబులు**

1.3　2.4　3.2　4.3
5.4　6.2



Dr. P.Harish, Director
Perfect Academy,
Hyderabad

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

# శక్తి వనరులు

**1. క్రింది వానిలో థర్మల్ పవర్ స్టేషన్‌లలో తప్పుగా జతపరచినది ఏది?**
1. కాయంకుళం - కేరళ
2. ఫరాక్క - పశ్చిమబెంగాల్
3. దాద్రి - ఉత్తరప్రదేశ్
4. వూంచహార్ - ఛత్తీస్‌ఘడ్

**2. కోరాడి థర్మల్ పవర్‌స్టేషన్ ఎక్కడ ఉన్నది?**
1. సికింద్రాబాద్  2. నాగపూర్
3. రాయ్‌పూర్  4. ముంబాయి

**3. ప్రతిపాదన (ఎ) : సాంప్రదాయేతర శక్తి వనరులను పునరుద్ధరణ శక్తి వనరులు అని పిలుస్తారు.**
**కారణం (ఆర్) : ఈ శక్తి వనరులు ఎల్లపుడు లభిస్తాయి.**
**సరైన దానిని గుర్తించుము**
1. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం
2. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
3. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు.

**4. అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ అనగా**
ఎ. 1000 మె.వా. గల ప్రాజెక్టు
బి. 1000 మె.వా. కంటే తక్కువ గల ప్రాజెక్టు
సి. 2000 మె.వా. కంటే తక్కువ గల ప్రాజెక్టు
డి. 4000 మె.వా. కంటే ఎక్కువ గల ప్రాజెక్టు.
1. ఎ మరియు సి  2. బి మాత్రమే  3 . ఎ,బి మరియు సి  4. డి మాత్రమే

**5. ఈ క్రింది వానిలో సహజవాయువు ఆధారిత విద్యుత్ ప్లాంట్‌లో లేనిది**
1. మహానంది-ఉత్తరప్రదేశ్
2. కావాస్ - గుజరాత్
3. విజ్జేశ్వరం - ఆంధ్రప్రదేశ్
4. తాల్చేర్ - ఒరిస్సా

**6. క్రింది వాటిని జతపరచుము**
1.మత తిల్ల  ఎ. బెట్వా
2. నాతఫా జాక్రి  బి. సట్లెజ్
3. మండి  సి. ఉహి
4. సలాల్  డి. చినాబ్
1. 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

**7. హాట్ స్ప్రింగ్స్ వలన జనించే శక్తిని ఏమంటారు?**
1. సౌరశక్తి  2. పవన శక్తి
3. భూతాపశక్తి  4. తరంగశక్తి

**8. ఓ.టి.ఇ.సి. అనగా**
1. సముద్ర ఖనిజాలు
2. అలలు (టైడల్) మరియు తరంగాల ఇంధనము
3. సముద్రాల నుండి వస్తున్న ఉప్పు ద్రావణం
4. సముద్రపు థర్మల్ గ్రేడియంట్ ఇంధనం

**9. పవనశక్తి స్థాపిత సామర్థ్యంలో వరుసక్రమంలో ఉన్న రాష్ట్రాలు**
1. తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్
2. గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు
3. మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, గుజరాత్
4. రాజస్థాన్, తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర

**10.క్రింది వానిలో సాంప్రదాయేతర ఇంధన వనరు కానిదేది?**
1. సౌరశక్తి  2. పవనశక్తి
3. సహజవాయువు  4. జలవిద్యుత్

**11.ప్రతిపాదన (ఎ) : భారతదేశంలో మొట్టమొదటి జలవిద్యుత్ ప్రాజెక్టును 1902 కర్ణాటకలో ఏర్పాటు చేసారు.**
**కారణం (ఆర్) : ఈ ప్రాజెక్టు శివసముద్రం జలపాతం వద్ద కావేరి నదిపై నిర్మించబడింది.**
**సరైన దానిని గుర్తించుము**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం
4. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.

**12. క్రింది వానిలో సరికానిది ఏది?**
1. దేహార్ జల విద్యుత్‌కేంద్రం హిమాచల్‌ప్రదేశ్‌లో కలదు.
2. రిహాండ్ జలవిద్యుత్ కేంద్రం మధ్యప్రదేశ్ మరియు ఉత్తరప్రదేశ్‌ల ఉమ్మడి ప్రాజెక్టు
3. సువర్ణరేఖ జలవిద్యుత్ కేంద్రం జార్ఖండ్‌లో ఉంది.
4. ఇందిరాగాంధీ అణువిద్యుత్ కేంద్రం న్యూఢిల్లీలో ఉంది.

**13.క్రింది ప్రవచనాలను పరిశీలింపుము**
ఎ. దేశంలో మొట్టమొదటి అణురియాక్టర్ పేరు అప్సర
బి. అప్సర అణురియాక్టర్‌ను ముంబాయిలోని బాబా అటామిక్ రీసెర్చ్‌లో ఏర్పాటు చేసారు.
1. ఎ మరియు  2. బి మాత్రమే
3. ఎ మరియు బి  4. పై రెండు తప్పు

**14.“కల్పకం అణువిద్యుత్ కేంద్రం” సరైన అంశాలను ఎంచుకొనుము.**
ఎ. ఇది స్థాపించబడిన సం. 1984 జనవరి 24
బి. దీనినే ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ అని కూడా అంటారు.
సి. ఇక్కడ గల అణురియాక్టర్ పేరు కామిని
డి. ఈ రియాక్టర్ ద్వారా ప్లూటోనియంను ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు.
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి  4. ఎ,బి,సి మరియు డి

**15. సాంప్రదాయేతర వనరుల మంత్రిత్వశాఖ ఏర్పాటైన సంవత్సరం**
ఎ. 1982  బి. 1992
సి. 2002  డి. 1970

**16.క్రింది వాటిని జతపరుచుము**
1. రావత్ భటా  ఎ. మహారాష్ట్ర
2. తారాపూర్  బి. కర్ణాటక
3. నరోరా  సి. రాజస్థాన్
4. కైగా డి. ఉత్తరప్రదేశ్
1. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

**17.ప్రతిపాదన (ఎ) - దేశంలో అత్యంత ఎత్తైన జల విద్యుత్ ప్రాజెక్టు నాఫ్తాజాక్రి**
**కారణం (ఆర్) - దేశంలో అధికంగా జల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది - బాక్రానంగల్ జలవిద్యుత్ కేంద్రం**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**18.క్రింది ఏయే రాష్ట్రాలలో క్రూడ్ ఆయిల్ లభిస్తుంది.**
ఎ. అస్సోం  బి. గుజరాత్
సి. రాజస్థాన్
1. ఎ మాత్రమే  2. బి మాత్రమే
3. ఎ మరియు బి  4.ఎ,బి మరియు సి

**19.క్రింది వాటిలో సరైన దానిని గుర్తించుము**
ఎ. ఆసియాలోనే అతిపెద్ద సోలార్ ప్లాంట్ మధ్యప్రదేస్‌లో రీవాలో ఉంది.
బి. ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ కర్మాగారంను లడక్‌లో ఏర్పాటు చేసారు.
సి. థార్ ఎడారి ప్రాంతము సౌర విద్యుత్ ప్లాంట్‌ల స్థాపనకు అనుకూలమైనది.
డి. భారతదేశంలో మొదటి సౌరవిద్యుత్ కేంద్రం కళ్యాణ్‌ఖని (మధ్యప్రదేశ్)
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి  4. ఎ,బి,సి,డి

**20. కాలకోట్ టెర్షియరి బొగ్గు గనులు భారత్‌లో ఏ ప్రాంతములో సంబంధం ఉంది?**
1. హిమాలయ పర్వత ప్రాంతము
2. అసోం లోని బ్రహ్మపుత్ర నదీ లోయ
3. జార్ఖండ్ మరియు పశ్చిమ బెంగాల్‌లో ఉన్న దామోదర్ నదీలోయ
4. కేరళలోని కార్డమం కొండలు

**21.తెలంగాణ రాష్ట్రంలో ఏకైక భారజల కర్మాగార కేంద్రం ఎక్కడ ఉంది?**
1. కొత్తగూడెం  2. మణుగూరు
3. పాల్వంచ  4. భూపాలపల్లి

**22.క్రింది వానిలో బయోగ్యాస్‌కి సంబంధించని అంశము ఏది?**
1. బయోగ్యాస్‌లో మీథేన్, కార్బన్‌డయాక్సైడ్ ఉంటాయి.
2. భారతదేశంలో మొదటి బయోగ్యాస్ కేంద్రం పంజాబ్‌లోని జలభారిలో ఏర్పాటు చేసారు.
3. భారతదేశంలో అత్యంత వికేంద్రీకరణ శక్తి వనరు బయోగ్యాస్
4. దేశంలో బయోగ్యాస్‌ను ఎక్కువగా ఫిరోహి నుండి ఉత్పత్తి చేస్తున్నారు.

**23. క్రింది వాటిని జతపరుచుము**
1. కాక్వరా  ఎ. బీహార్
2. న్యూనిపల్లి  బి. ఆంధ్రప్రదేశ్
3. గిర్వా  సి. మహారాష్ట్ర
4. గాంధార  డి. గుజరాత్
1. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

**24.ఈ క్రింది ఏయే ప్రాంతాలలో షేల్‌గ్యాస్ రిజర్వులు కనుగొనబడ్డాయి?**
ఎ. కాంబే బేసిన్  బి. కావేరి బేసిన్
సి. కె/జి బేసిన్
1. ఎ మరియు బి  2. ఎ,బి మరియు సి3. బి మరియు సి  4. ఎ మరియు సి

**25.ప్రతిపాదన (ఎ) - జలవిద్యుత్ వంటి సాంప్రదాయ శక్తివనరులు కాలుష్యానికి కారణం కావు. కానప్పటికి**
**కారణం (ఆర్) - భారీ జల విద్యుత్ ప్రాజెక్టుల వలన పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటుంది.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**26. క్రింది వాటిలో సరైన దానిని ఎంచుకొనుము**
ఎ. ఎన్.టి.పి.సి. ని 1975లో ఏర్పాటు చేసారు.
బి. బొగ్గు, నీటి ఆవిరి మరియు సహజవాయువు ఆధారంగా విద్యుత్ ఉత్పాదనను చేపడుతారు.
సి. దేశంలో ప్రయివేటు రంగంలో ఏర్పాటు చేసిన సహజవాయువు ఆధారిత విద్యుత్ కేంద్రం జేగురుపాడు.
డి. దేశంలో మొదటిసారిగా గాలిమరలను 1986లో తీరప్రాంతాలలో ఏర్పాటు చేసారు.
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ,బి,సి మరియు డి

**27. క్రింది వాటిలో తప్పుగా జతపరచినది**
1. పుగాలోయ - జమ్ముకాశ్మీర్
2. తాతాపానీ- జార్ఖండ్
3. మణికరణ్ - హిమాచల్‌ప్రదేశ్
4. భాక్రేశ్వర్ - పశ్చిమ బెంగాల్

**28. క్రింది వాటిని జతపరచిండి**

| ప్రాంతము | స్థాపించిన సం. |
|---|---|
| 1. తారాపూర్ | ఎ, 1969, అక్టోబరు 28 |
| 2. కల్పకం | బి. 1984, జనవరి 24 |
| 3. నరోరా | సి. 1991, జనవరి 1 |
| 4. కాక్రపారా | డి. 1993, మే 6 |
| 5. కైగా | ఇ. 2000, నవంబరు 16 |

1. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
2. 1-సి, 2-డి, 3-ఇ, 4-ఎ, 5-బి
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
4. 1-ఎ, 2-సి, 3-ఇ, 4-బి, 5-డి

**29. క్రింది వానిని జతపరుచుము**
1. మెట్టూర్ జల విద్యుత్  ఎ. మురళినది
2. పాపనాశనం  బి. కావేరి నది
3. మయూరాక్షి  సి. సీలేరు నది
4. బలిమెల  డి. తామ్రపానీ
1. 1-బి ,2-డి, 3-ఎ, 4-సి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**30. ప్రతిపాదన (ఎ) - దేశంలో వేలాశక్తికి అత్యంత అనుకూలమైన ప్రాంతాలు - గల్ఫ్ ఆఫ్ కంబట్, గల్ఫ్ ఆఫ్ కచ్**
**కారణం (ఆర్) - భారతదేశంలో మొదటి తరంగశక్తి విద్యుత్ కేంద్రం గుజరాత్‌లోని కాంబే సింధుశాఖ ప్రాంతంలో గల కాండ్లా వద్ద ఏర్పాటు చేసారు.**
**సరైన దానిని గుర్తించండి.**
1. (ఎ) నిజమైనది కాని (ఆర్) తప్పు
2. (ఎ) తప్పు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఆర్) (ఏ)కి సరియైన వివరణ.
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్) (ఏ)కి సరియైన వివరణ కాదు.

**31.న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ప్రధాన కేంద్రం ఎక్కడ గలదు?**
1. బెంగుళూరు  2. హైదరాబాదు
3. ముంబై  4. చెన్నై

**32. క్రింది వాటిలో సరికానిది ఏది?**
ఎ. భారత్‌లో మొట్టమొదటి అలల శక్తి కేంద్రం - విజింజం
బి. భారత్‌లో మొదటి తరంగ విద్యుత్ కేంద్రం -జలధారి
సి. దేశంలోమొదటి సౌరశక్తి కేంద్రంను చోగ్లాంసర్ వద్ద నిర్మించారు.
డి. సోలార్ స్టేట్ ఆఫ్ ఇండియాగా అరుణాచల్‌ప్రదేశ్‌ను పిలుస్తారు.
1. ఎ మాత్రమే  2. బి మరియు సి
3. బి మరియు డి  4. ఎ మరియు సి

**జవాబులు :**
1)4, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)3, 8)4, 9)1, 10)3, 11)1, 12)4, 13)3, 14)4, 15)2, 16)1, 17)2, 18)4, 19)3, 20)1, 21)2, 22)4, 23)3, 24)3, 25)1, 26)4, 27)2, 28)3, 29)1, 30)4. 31)2, 32)3.



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**ప్ర. క్రింది వాటిని జతపరచండి**

ఎ. 14 వాణిజ్య బ్యాంకుల జాతీయాకరణ
1. 1980
బి. 6 వాణిజ్య బ్యాంకుల జాతీయాకరణ
2. 1975
సి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్థాపన
3. 1969
డి. భారతీయ రిజర్వు బ్యాంకు స్థాపన
4. 1935

ఎ. ఎ-3, బి-1, సి-2, డి-4
బి. ఎ-1, బి-4, సి-2, డి-3
సి. ఎ-2, బి-3, సి-1, డి-4
డి. ఎ-1, బి-3, సి-2, డి-4

- జవాబు : ఎ
- **వివరణ** : అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1969 జులై 19న 50 కోట్లకు పైగా డిపాజిట్లు కలిగిన 14 బ్యాంకులను జాతీయం చేసారు. వాణిజ్య బ్యాంకుల యాజమాన్యం మరియు నిర్వహణను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని బ్యాంకుల జాతీయాకరణ అంటారు.

**లక్ష్యాలు :-**

1. బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజలకు విశ్వసనీయత కలిగించడం.
2. ఆర్థికశక్తి కేంద్రీకరణను అరికట్టడం
3. పూర్తిస్థాయి ఉపాధిని పొందడం.
4. సహజ వనరుల పూర్తి వినియోగం
5. ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం
6. సామాజిక మరియు ఆర్థిక న్యాయం
7. జాతీయ పొదుపులను సమీకరించి, వాటిని ఉత్పాదక ప్రయోజనాల కోసం ఉపయోగించడం
8. బ్యాంకు నిధుల దుర్వినియోగం అరికట్టడం

**1969లో జాతీయం చేసిన బ్యాంకుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.**

1. బ్యాంక్ ఆఫ్ ఇండియా
2. అలహాబాద్ బ్యాంక్
3. బ్యాంక్ ఆఫ్ బరోడా
4. కెనరా బ్యాంక్
5. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
6. దేనా బ్యాంక్
7. సిండికేట్ బ్యాంక్
8. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
9. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
10. ఇండియన్ బ్యాంక్
11. యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్
12. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు
13. యునైటెడ్ బ్యాంకు ఆఫ్ ఇండియా
14. పంజాబ్ నేషనల్ బ్యాంకు

- రెండవసారి, ఆర్థిక వ్యవస్థ నియంత్రణ మరియు ప్రజా సంక్షేమం కోసం 1980, ఏప్రిల్ 15న 200 కోట్లకు పైబడి డిపాజిట్లు కలిగిన ఆరు వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసారు. సాంఘికసంక్షేమం, ప్రయివేటు గుత్తాధిపత్యం నియంత్రించి, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకుల విస్తరణతో ప్రాధాన్యతా రంగాల రుణాల పెంపు మొదలైనవి ఈ రెండోదశలోని జాతీయాకరణ ముఖ్య ఉద్దేశ్యాలు. జాతీయం కాబడిన ఆరు బ్యాంకులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.
- అవి 1. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (2) కార్పోరేట్ బ్యాంక్ (3) పంజాబ్ & సింధ్ బ్యాంకు (4) విజయా బ్యాంకు (5) ఆంధ్రా బ్యాంక్ మరియు (6) న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు :-**

- శ్రీ ఎం. నరసింహం కమిటీ సిఫారసుల మేరకు అక్టోబరు 2, 1975లో మొదటిసారిగా 5 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు స్థాపించబడ్డాయి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పితామహుడిగా పిలువబడే ఎం. స్వామినాథన్ వీటిని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 10,500కి పైగా శాఖలు ఉన్నాయి.
- ఈ బ్యాంకుల ప్రధానలక్ష్యం చిన్న, సన్నకారు రైతులు, కార్మికులు, చేతివృత్తి పనివారు మరియు పారిశ్రామిక వేత్తలకు రుణాలు అందించడం.
- మొదట స్థాపించిన 5 గ్రామీణ బ్యాంకులు క్రింది నగరాల్లో ఉన్నాయి.
  1. గోరఖ్‌పూర్ (యు.పి.) (2) మొరాదాబాద్ (యుపి) (3) జైపూర్ (రాజస్థాన్) (4) భివానీ (హర్యానా) (5) మాల్దా (ప.బెం)
- ఈ ఐదు బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు యునైటెడ్ కమర్షియల్ బ్యాంకుల స్పాన్సర్‌షిప్‌లో స్థాపించబడ్డాయి.
- భారతదేశంలో 2004 సంవత్సరం వరకు 196 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి. వ్యాస్ కమిటీ, సర్వేశాయ్ కమిటీ సూచనల మేరకు గ్రామీణ పరపతిని పరిష్టపరచడానికి ఈ బ్యాంకుల విలీన కార్యక్రమం మొదలైంది. ఫలితంగా ప్రస్తుతం 43 బ్యాంకులున్నాయి. నాబార్డ్, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. సిక్కిం, గోవా రాష్ట్రాలలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు స్థాపించబడలేదు.

**భారత రిజర్వు బ్యాంకు (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - ఆర్‌బిఐ) :-**

- **కేంద్ర బ్యాంకు పరిణామ క్రమం :-**

కేంద్రబ్యాంకు, ద్రవ్య మరియు బాంకింగ్ వ్యవస్థలో శిఖరాగ్ర బ్యాంకు కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండడంతో పాటు అంతిమ రుణదాతగా వ్యవహరించేదే కేంద్రబ్యాంకు అంటారు. ప్రపంచవ్యాప్తంగా 19వ శతాబ్దంలోనే కేంద్రబ్యాంకులు అధిక ప్రాచుర్యంలోకి వచ్చాయి.

అతి ప్రాచీన కేంద్రబ్యాంకు, స్వీడన్‌లో 1668లో రిక్స్ బ్యాంక్ పేరుతో నెలకొల్పబడింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ 1694లో స్థాపించబడింది. కానీ 1844నుండి మాత్రమే తన విధులను నిర్వహిస్తోంది. 1814లో బ్యాంక్ నెదర్లాండ్స్, 1856లో బ్యాంక్ ఆఫ్ స్పెయిన్ నెలకొల్పబడ్డాయి. అమెరికాలో ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ 1913లో ఏర్పడింది.

1920లో బ్రస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్రబ్యాంకుల స్థాపనకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

**భారత్ రిజర్వు బ్యాంకు - చరిత్ర :-**

1921లో మనదేశ కేంద్రబ్యాంకుగా ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను నెలకొల్పడం జరిగింది. 1926లో హిల్టన్ యంగ్ కమిషన్ (దీనినే రాయల్ కమిషన్ ఆన్ ఇండియా కరెన్సీ & ఫైనాన్స్ అంటారు) సిఫారసు మేరకు భారత రిజర్వు బ్యాంకును దేశకేంద్ర బ్యాంకుగా నెలకొల్పడమైనది. భారత రిజర్వు బ్యాంకు 5 కోట్ల అధీకృత మూలధనంతో స్థాపించబడింది. 1949 జనవరి 1న రిజర్వు బ్యాంకు జాతీయం చేయబడింది.

**ఆర్‌బిఐ-స్వరూపం :-**

ఆర్‌బిఐ వ్యవహారాలను కేంద్ర బోర్డ్ ఆఫ్ డైరెక్టరుల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. కొన్ని ప్రత్యేక బాధ్యతలను రిజర్వ్ బ్యాంకు స్థానిక బోర్డులు మరియు కమిటీలకు అప్పగించడం జరుగుతుంది. రిజర్వు బ్యాంకు చట్టం ప్రకారం పశ్చిమ, తూర్పు, ఉత్తర, దక్షిణ ప్రాంతాలైన ముంబాయి, కోల్‌కత్తా, న్యూఢిల్లీ, చెన్నయ్‌లలో 4 స్థానిక బోర్డులను కేంద్రబ్యాంకు కలిగి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో 22 ప్రాంతీయ కార్యాలయాలను రిజర్వుబ్యాంకు కలిగి ఉంది.

- ఆర్‌బిఐ, భారతదేశం, బర్మా, పాకిస్థాన్‌లకు 1947 ఏప్రిల్ వరకు కేంద్రబ్యాంకుగా వ్యవహరించింది. ఆర్‌బీఐ చిహ్నంలో Double Mohur, Bengal Tiger, Palm Tree ఉన్నాయి. ఆర్‌బిఐ 'న్యూస్ లెటర్' అనే పక్షపత్రికను 1974 నుండి ప్రచురిస్తోంది.
- రిజర్వ్ బ్యాంకుకు అధిపతి గవర్నర్. ఇతనిని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ అని పిలుస్తారు. వీరిని కేంద్రప్రభుత్వం నియమిస్తుంది. రిజర్వుబ్యాంకు పాలక బోర్డులో 21మంది డైరెక్టర్ను ఉంటారు. వీరి పదవీకాలం 4 సం.లు. సెంట్రల్ బోర్డు వీరిని కలిగి ఉంటుంది.
  1. గవర్నర్
  2. 4గురు రిజర్వ్‌బ్యాంకు డిప్యూటీ గవర్నర్లు
  3. ఆర్‌బిఐ చట్టంలోని 9వ సెక్షన్ ప్రకారం ఏర్పాటు చేయబడిన 4 లోకల్ బోర్డుల నుండి ఒక్కొక్కరు చొప్పున 4గురు డైరెక్టర్లు (కేంద్రం నామినేట్ చేస్తుంది.)
  4. కేంద్రప్రభుత్వం నామినేట్ చేయబడిన 10మంది డైరెక్టర్లు
  5. కేంద్రప్రభుత్వం నామినేట్ చేసిన ఇద్దరు ప్రభుత్వ అధికారులు ఉంటారు.

**రిజర్వుబ్యాంకు గవర్నర్లు :**

రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మొదటి గవర్నర్‌గా సర్ ఓస్బోర్న్ స్మిత్ ఉన్నారు. ఇతను ఏప్రిల్ 1, 1935న పదవీ బాధ్యతలు స్వీకరించారు. బ్రిటీష్ బ్యాంకర్, మరియు ఆర్థికవేత్త అయిన ఈయన ఆర్‌బిఐకి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆర్‌బిఐకి గవర్నర్‌గా పనిచేసిన మొదటి భారతీయుడు సర్ సి.డి. దేశ్‌ముఖ్. ఎక్కువకాలం (సుమారు 7 సం.లు) గవర్నర్‌గా పనిచేసినవారు బెనెగల్ రామారావు (1949-1957) కాగా అతి తక్కువకాలం (20 రోజులు) పదవిలో ఉన్నవారు అమితావ్ ఘోష్ (1985 జనవరి-1985 ఫిబ్రవరి). 15వగవర్నర్ మన్మోహన్ సింగ్, తరువాత 13వ ప్రధానమంత్రిగా ఉన్నారు. డిసెంబరు 12, 2018 నుండి 25వ గవర్నర్‌గా శక్తికాంతదాస్ ఉన్నారు. కనీస మద్దతు ధరలను సూచించిన గవర్నర్ ఎల్.కె. ఝా కాగా, బ్యాంకింగ్ రంగ పితామహుడు ఆర్‌బిఐ గవర్నర్ ఎన్. నరసింహం.

**ఆర్‌బిఐ గవర్నర్లు**

| వ.నెం. | గవర్నర్ పేరు | పదవీకాలం |
|---|---|---|
| 01. | సర్ ఒస్బోర్న్‌స్మిత్ | ఏప్రిల్ 1, 1935 నుండి జూన్ 30, 1937 వరకు |
| 02. | సర్ జేమ్స్ బ్రైడ్ టేలర్ | జులై 1, 1937 - ఫిబ్రవరి 17, 1943 |
| 03. | సర్ సి.డి. దేశ్‌ముఖ్ | ఆగష్టు 11, 1943 - జూన్ 30, 1949 |
| 04. | సర్ బెనెగల్ రామారావు | జులై 1, 1949 - జనవరి 14, 1957 |
| 05. | కె.జి. అంబేగావ్కర్ | జనవరి 14,1957 - ఫిబ్రవరి 28,1957 |
| 06. | హెచ్.వి.ఆర్. అయ్యంగార్ | మార్చి 1,1957- ఫిబ్రవరి 28,1962 |
| 07. | పి.సి. భట్టాచార్య | మార్చి 1, 1962-జూన్ 30,1967 |
| 08. | ఎల్.కె. ఝా | జులై 1, 1967-మే 3, 1970 |
| 09. | బి.ఎన్. అదార్కర్ | మే 4, 1970-జూన్ 15,1970 (42 రోజులు) |
| 10. | యస్. జగన్నాథన్ | జూన్ 16,1970-మే 19,1975 |
| 11. | ఎన్.సి. సేన్ గుప్తా | మే 19, 1975-ఆగష్టు 19,1975 |
| 12. | కె.ఆర్. పూరి | ఆగష్టు 20, 1975-మే 2, 1977 |
| 13. | ఎన్. నరసింహన్ | మే 3, 1977-నవంబరు 30, 1977 |
| 14. | ఐ.జి. పటేల్ | డిసెంబరు 1, 1977- సెప్టెంబరు 15, 1982 |
| 15. | మన్మోహన్ సింగ్ | సెప్టెంబరు 16, 1982 - జనవరి 14, 1985 |
| 16. | అమితవ్ ఘోష్ (ఘోష్) | జనవరి 15, 1985 - ఫిబ్రవరి 4, 1985 (20రోజులు) |
| 17. | ఆర్.ఎన్. మల్హోత్ర | ఫిబ్రవరి 4, 1985- డిసెంబరు 22, 1990 |
| 18. | యస్. వెంకట్రామన్ | డిసెంబరు 22, 1990 - డిసెంబరు 21, 1992 |
| 19. | సి. రంగరాజన్ | డిసెంబరు 22, 1992- నవంబరు 21, 1997 |
| 20. | బిమల్ జలాన్ | నవంబరు 22, 1997- సెప్టెంబరు 6, 2003 |
| 21. | వై.వి. రెడ్డి | సెప్టెంబరు 6, 2003- సెప్టెంబరు 5, 2008 |
| 22. | డి.సుబ్బారావు | సెప్టెంబరు 5, 2008- సెప్టెంబరు 4, 2013 |
| 23. | రఘురామ్ రాజన్ | సెప్టెంబరు 4, 2013- సెప్టెంబరు 4, 2016 |
| 24. | ఉర్జిత్ పటేల్ | సెప్టెంబరు 4,2016- డిసెంబరు 11,2018 |
| 25. | శశికాంత్ దాస్ | డిసెంబరు 12,2018 -ప్రస్తుతం |

**ప్రస్తుతం ఆర్‌బిఐ ఉప గవర్నర్లు :**

1. స్వామినాథన్ జాంకీరామన్
2. మైఖేల్ దేబబ్రత పాత్ర
3. ఎం. రాజేశ్వర్‌రావు
4. టి. రబీశంకర్

- 14వ ఆర్థిక సంఘం అధ్యక్షుడుగా పనిచేసిన, 21వ ఆర్‌బిఐ గవర్నర్ డా. వై.వి. రెడ్డి.
- ఆర్‌బిఐ గవర్నర్లుగా పనిచేసిన తెలుగువారు వై.వి. రెడ్డి, మరియు డి. సుబ్బారావు

**రిజర్వ్‌బ్యాంకు విధులు :**

రిజర్వుబ్యాంకు నిర్వహించే విధులను స్థూలంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. సాంప్రదాయక విధులు 2. పర్యవేక్షణ విధులు 3. ప్రోత్సాహక విధులు

**సాంప్రదాయక విధులు :**

ఎ. నోట్ల జారి
బి. ప్రభుత్వ బ్యాంకరు :
సి. బ్యాంకులకు బ్యాంకు :
డి. అంతిమ ఋణదాత :
ఇ. క్లియరింగ్ హౌస్ :
ఎఫ్. విదేశీ మారక నిల్వల పరిరక్షణ :
జి. పరపతి నియంత్రణ (కంట్రోలర్ ఆఫ్ క్రెడిట్) :

(వీటి గురించి తరువాత సంచికలో వివరంగా తెలుసుకుందాం....)



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# వీక్లీ రౌండప్





## అంతర్జాతీయం

### అక్టోబర్ 9 - అక్టోబర్ 15

- పాలస్తీనాకు చెందిన తీవ్రవాద గ్రూపు హమాస్ అల్ అక్సా ఫ్లడ్ అనే ఆపరేషన్ చేపట్టింది. దానిలో భాగంగా సుమారు 5వేల రాకెట్లతో ఇజ్రాయిల్‌పై దాడి చేసింది. ఆ ఘటనకు ప్రతీకరంగా.. ఇజ్రాయిల్ దళాలు ఆపరేషన్‌కు ఐరన్ స్వార్డ్స్ చేపట్టారు.
- ఇజ్రాయెల్-హమాస్ యుద్ధనేపథ్యంలో ఇజ్రాయెల్ లో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ అజయ్ విజయవంతంగా కొనసాగుతున్నది.
- హాలీవుడ్ నటుడు, నిర్మాత మైఖేల్ డగ్లస్ సత్యజిత్ రే జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యారు. 54వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు.
- న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగే జీ20 దేశాల పార్లమెంటరీ స్పీకర్ల శిఖరాగ్ర సమావేశానికి కెనడా హాజరు కావడం లేదు.
- శాస్త్రవేత్తలు తొలిసారి విజయవంతంగా పూర్తి స్థాయిలో పనిచేసే బయో ప్రింటెడ్ చర్మాన్ని తయారుచేశారు.
- నాలుగు దశాబ్దాల అనంతరం భారత్-శ్రీలంక మధ్య పడవ సేవలు ప్రారంభమయ్యాయి. తమిళనాడులోని నాగపట్టణం, శ్రీలంకలోని కంకేసంతురై మధ్య నడిచే అంతర్జాతీయ హై స్పీడ్ ప్రయాణికుల ఫెర్రీ సర్వీస్ ప్రారంభమైంది.
- భారత్, కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, కెనడా విదేశాంగ మంత్రితో అమెరికాలో రహస్య భేటీ అయ్యారు.
- పఠాన్‌కోట్ ఉగ్రదాడికి సూత్రధారి, భారత్ మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది షాహిద్ లతీఫ్ హత్యకు గురయ్యాడు.
- భారతీయ ఉద్యోగుల కుటుంబసభ్యుల రాకపోకలను సులభతరం చేస్తూ కెనడా సూపర్ వీసా నిబంధనల్ని సులభతరం చేసింది. సూపర్ వీసా గడువును 10 ఏళ్లకు పెంచింది. పలుమార్లు కెనడాలోకి ప్రవేశం కల్పించే టెంపరరీ రెసిడెంట్ వీసా(టీఆర్‌వీ)నే 'సూపర్ వీసా'గా పేర్కొంటారు. గతంలో ఈ వీసాతో వచ్చినవారు గరిష్టంగా రెండేళ్ల వరకే ఆ దేశంలో నివాసం ఉండేందుకు అవకాశముంది.
- హమాస్ వైమానిక దళ నేత మురాద్ అబూ మురాద్ వైమానిక దాడుల్లో చనిపోయినట్లు ఇజ్రాయిల్ రక్షణ దళాలు పేర్కొన్నాయి.
- హమాస్ మిలిటెంట్ల చేతుల్లో ఉక్రెయిన్ ఆయుధాలు ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆరోపించారు. ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి ఉక్రెయిన్ ఆయుధాలు అమ్ముతోందని పుతిన్ ఆరోపించారు.
- హమాస్ మిలిటెంట్ గ్రూపును సమూలంగా మట్టుపెట్టే ప్లాన్‌లో భాగంగా ఇజ్రాయెల్ 'గ్రౌండ్ ఆపరేషన్' ప్రారంభించింది. గాజా భూభాగంలోకి తమ బలగాలు, యుద్ధ ట్యాంకులు ప్రవేశించినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) ప్రకటించింది.
- ఉత్తర గాజా రీజియన్‌లో ఉంటున్న దాదాపు 11 లక్షల మంది పాలస్తీనియన్ పౌరులు 24 గంటల్లో వెంటనే ఆ ప్రాంతాన్ని వీడి, దక్షిణ గాజాలోకి వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలు ఇవ్వడంపై ఐక్యరాజ్యసమితి అభ్యంతరం వ్యక్తం చేసింది.
- అమెరికాలోని భారతీయులకు ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ కార్డులను ఐదేళ్ల కాలపరిమితికి జారీ చేయనున్నట్టు యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) వెల్లడించింది.
- లోహ గ్రహశకలంపై పరిశోధనలు చేసేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) చేపట్టిన సైకి మిషన్ విజయవంతమైంది. కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ ఎక్స్ శుక్రవారం ఈ ప్రయోగాన్ని చేపట్టింది.
- గాజాపై ఇజ్రాయెల్ బాంబు దాడులు ఆపకపోతే ఇతర సరిహద్దుల్లో యుద్ధం మొదలు కావచ్చని ఇరాన్ హెచ్చరించింది.
- ఇండియన్-అమెరికన్ యువ శాస్త్రవేత్త గీతాంజలి రావు (17) ను అమెరికా ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్ వైట్ హౌస్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. కొలరాడోకు చెందిన గీతాంజలి రావు కాలుష్యాన్ని కనుగొనే సాధనాన్ని అభివృద్ధిపరచారు.
- పాలస్తీనా సార్వభౌమాధికారం, స్వతంత్ర రాజ్య స్థాపనకు మద్దతిస్తున్నట్లు భారత్ ప్రకటించింది.
- అంతరిక్షం నుంచి భూమిపైకి తీసుకొచ్చిన బెన్ను గ్రహశకలం నమూనాల్లో నీరు, కార్బన్ ఆనవాళ్లు ఉన్నట్టు నాసా వెల్లడించింది.
- మహాత్మా గాంధీ 8 అడుగుల విగ్రహాన్ని దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో ఉన్న టాల్‌స్టాయ్ ఫార్మ్‌లో ఆవిష్కరించారు.
- భారత్ వెలుపల అతిపెద్ద హిందూ దేవాలయం అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం రాబిన్స్‌విల్లే నగరంలో ప్రారంభమైంది.
- అఫ్గానిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపంలోఇప్పటివరకు 2,445 మంది మరణించారు.
- కులవివక్ష వ్యతిరేక బిల్లును అమెరికాలోని కాలిఫోర్నియా గవర్నర్ గెవిన్ న్యూసమ్ తిరస్కరించారు.

## జాతీయం

### అక్టోబర్ 9 - అక్టోబర్ 15

- చంద్రయాన్-3 చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన ఆగస్ట్ 23ను జాతీయ అంతరిక్ష దినంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.
- ఉప్పుడు బియ్యంపై 20 శాతం ఎగుమతి సుంకం వసూలు గడువును కేంద్ర ప్రభుత్వం 2024 మార్చి 31 వరకు పొడిగించింది.
- ఇటీవల రాజ్యసభలో ప్రవేశపెట్టిన ఎలక్షన్ కమిషనర్ల నియామకం, నిబంధనల బిల్లుపై మాజీ ఎన్నికల ప్రధాన కమిషనర్ ఎస్‌వై ఖురేషి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషనర్లకు ఇప్పటివరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి స్థాయి హోదా ఉండేదని, దాన్ని క్యాబినెట్ సెక్రటరీ స్థాయికి తగ్గించేలా బిల్లులో పేర్కొనడం బాధాకరమని చెప్పారు. సెక్రటరీ స్థాయి అధికారులు లేదా ఆ హోదాతో సమాన హోదా కలిగిన వ్యక్తులనే ఎన్నికల కమిషనర్‌గా నియమించాలంటూ బిల్లులో ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామమని వెల్లడించారు.
- దేశంలోని యువత అభ్యున్నతికి వేదికగా నిలిచే స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ మేరా యువ భారత్ (మై భారత్)ను ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. 'దేశంలో 15-19 ఏళ్ల మధ్య 40 కోట్ల మంది యువత ఉన్నారు. వారి అభ్యున్నతికి ప్రభుత్వ వేదికగా నిలవడమే మేరా యువ భారత్ ప్రథమ కర్తవ్యం. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఈ సంస్థను జాతికి అంకితం చేయనున్నారు
- భారత వైమానిక దళం తూర్పు ద్వీపసముద్ర తీరప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ ఎర్త్ టూ ఎర్త్ వెర్షన్‌ను విజయవంతంగా పరీక్షించింది.
- రాజస్థాన్‌లో పోలింగ్ తేదీని నవంబర్ 23కు బదులుగా 25వ తేదీకి మార్చారు.
- ఈ ఐదు రాష్ట్రాల్లో 7.8 కోట్ల మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.
- కాలేజీ ఫీజులు, హాస్టల్ వసతి, కాలేజీ ర్యాంకింగ్.. తదితర సమాచారాన్ని కాలేజీలు, యూనివర్సిటీలు తమ అధికారిక వెబ్‌సైట్‌లలో పొందుపరచాలని యూజీసీ ఆదేశాలు జారీచేసింది.
- మనీ లాండరింగ్ కేసులో ఎన్సీపీ మాజీ రాజ్యసభ ఎంపీ ఈశ్వర్‌లాల్ శంకర్‌లాల్ జైన్ లాల్వానీకి చెందిన రూ.315 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది.
- జడ్జీలు దేవుళ్లు కారని, న్యాయవాదులు, కక్షిదారులు వారి ముందు చేతులు కట్టుకొని ఒదిగి ఉండాల్సిన అవసరం లేదని కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.
- చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను వెంటనే అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తమిళనాడులోని అధికార పార్టీ డీఎంకే ఆధ్వర్యంలో ఉమెన్స్ రైట్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.
- కేరళ రాష్ట్రం ప్రవేశపెట్టిన లిటరసీ మిషన్‌లో భాగంగా చదువు నేర్చుకున్న అతిపెద్ద వయసు మహిళగా రికార్డు సృష్టించిన శతాధిక విద్యార్థిని కార్త్యాయని అమ్మ కన్నుమూశారు
- పాండిచ్చేరి ప్రభుత్వంలోని ఏకైక మహిళా ఎమ్మెల్యే, మంత్రి చంద్ర ప్రియాంక మంత్రి పదవికి రాజీనామా చేశారు.
- మిజోరంలో నవంబర్ 7న పోలింగ్ జరుగుతుంది. భద్రతా కారణాల రీత్యా ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో నవంబర్ 7న, నవంబర్ 17న జెరుగనుంది. మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న, రాజస్థాన్‌లో నవంబర్ 23న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.
- ఎన్నికల అక్రమాలను నివారించేందుకు ఎన్నికల సంఘం 'సీ విజిల్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.
- ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో క్రికెట్ పున:ప్రవేశానికి ఆమోదం లభించింది
- భారత వెటరన్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న షాంఘై మాస్టర్స్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచాడు.
- భారత్ ఓపెనర్ శుభ్ మన్ గిల్ వరుసగా రెండో నెలలో ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు.
- జాతీయ క్రీడలకు సంబంధించిన క్రీడా జ్యోతి ర్యాలీని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ గోవా రాజధాని పనాజీలో ప్రారంభించారు.
- ప్రస్తుతం ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ పసికూన అఫ్ఘానిస్థాన్ చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దాంతో ప్రపంచ క్రికెట్ చరిత్రలో టెస్టు క్రికెట్ ఆడే మొత్తం 11 జట్ల చేతిలో ఆ టీమ్ వన్ డే ప్రపంచకప్ మ్యాచ్‌లలో ఓడినట్లయ్యింది.
- వన్డే ప్రపంచకప్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. ఈ ఫలితంతో టీమ్ ఇండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. వన్డే ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు భారత్, పాకిస్థాన్ మధ్య ఎనిమిది మ్యాచ్‌లు జరగగా.. ఎనిమిదింట్లోనూ టీమ్‌ఇండియానే విజయం సాధించింది.

## రాష్ట్రీయం

- దేశంలో తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. తెలంగాణలో నవంబర్ 3 నుంచి నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కానుంది. నవంబర్ 15 నామినేషన్‌ల ఉపసంహారణకు చివరితేది. నవంబర్ 30న పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహించనున్నారు.
- తెలంగాణలో 1.58 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు.
- ఆరోగ్య శ్రీ గరిష్ఠ ఇన్సూరెన్స్‌ను రూ. 15 లక్షలకు పెంచి, ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు కూడా రూ. 15 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తామని, దీనికి కేసీఆర్ ఆరోగ్య రక్ష అని పేరు పెట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.
- ఆసరా పెన్షన్‌దారులకు ప్రస్తుతం రూ. 2 వేలు ఉన్న పెన్షన్‌ను రూ. 5 వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు
- అరుణోదయ కళాకారిణి విమలక్కకు సుద్దాల హనుమంతు- జానకమ్మ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు.
- హైదరాబాద్ శివారుల్లో రాతియుగపు ఆనవాళ్లు కనిపించాయి. గుట్టల్లో మధ్య యుగానికి చెందిన చిత్రాలు ప్రత్యక్షమయ్యాయి. ఓఆర్ఆర్ దగ్గర ఉన్న మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పారు వెనుక గుట్టల్లో ఒక పెద్ద రాయిపై మధ్య రాతి యుగానికి చెందిన మూడు తాబేళ్ల చిత్రాలు, ఒక చేప బొమ్మ, ఒక రేఖా చిత్రం ఎరుపు రంగులో గీసి కనిపించాయి. పాము పడగలాగ ఉన్న ఈ పెద్ద బండ రాయి మధ్య రాతి యుగపు మానవుల నివాసానికి అనువైన స్థలమని, అందుకే ఇక్కడ వాళ్లు గీసిన చిత్రాలు, నివసించిన ఆనవాళ్లు ఉన్నాయని చరిత్రకారులు తెలిపారు.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కొత్తగా నలుగురు న్యాయమూర్తుల పేర్లను సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. జస్టిస్ హరినాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి మండవ, జస్టిస్ జే.సుమతి, జస్టిస్ ఎస్. విజయన్ పేర్లతో కూడిన జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది.
- వరల్డ్‌పవర్‌లిఫ్టింగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బెంగళూరు వేదికగా జరిగిన పోటీల్లో నిర్వహించిన జాతీయ చాంపియన్‌షిప్‌లో శిల్ప స్వర్ణపతకం కైవసం చేసుకుంది.
- యువ అథ్లెట్ మణికంఠ 100 మీటర్ల పరుగులో 10.23 సెకన్లలోజాతీయ రికార్డు బద్దలు కొట్టాడు.
- ది అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్) తెలంగాణ చాప్టర్ కో-చైర్మన్‌గా శ్రీధర్ పిన్నపురెడ్డి నియమితులయ్యారు.
- రాకెట్లకు విడిభాగాలు సరఫరా చేస్తున్న ధృవ స్పేస్.. హైదరాబాద్‌లో శాటిలైట్ ఇన్‌ఫ్రా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నది.
- గుంటూరు జిల్లాలోని మాచర్ల మండలం కొప్పునూరు శివారులోని గుండాల వద్ద నున్న వీరుల వాగు సమీపంలోని కాకతీయుల కాలం నాటి శిథిల వెంకటేశ్వరాలయం వద్ద శిలలపై శిలాయుగపు కాలంలో చిత్రించిన దుప్పి బొమ్మను కనుగొన్నారు. కొత్త రాతియుగంలో వాటిని చెక్కినట్లు గుర్తించారు.

